

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 24 డిసెంబర్ 2025

పేజీలు 12


## నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ క్వారీలు

**నిద్రపోతున్న మైనింగ్ అధికారులు.. తూతూమంత్రంగా తనిఖీలు**

**అఫీషియల్‌గా వార్త వచ్చిన వెంటనే ఒక్క వాహనానికి చిన్న అపరాధ రుసుము**

**నెలవారి ముడుపులు అందకపోతే ఆకస్మికతనిఖీలు.. ఆపై ఎక్కడ తనిఖీలు లేవు**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలో సత్యవేడు మండలం మైనింగ్ క్వారీలకు పెట్టింది పేరు. రాజగోపాలపురంలో ఓవర్‌లోడ్‌తో వెళుతున్న వాహనాలను గ్రామస్తులు నిలిపివేత. అధిక లోడుతో వెళుతున్న వాహనాలను అడిగే నాథుడే లేడు గ్రామస్తులు వాపోతున్నారు. ఏమంటే ప్రతినెల గవర్నమెంట్ నుంచి జీతాలు కరెక్ట్ సమయానికి వస్తాయో లేవో గాని వీళ్ళకి మామూలు మాత్రం తేదీకి వచ్చేస్తాయి. రాకపోతే విజిలెన్స్ అధికారులు రోడ్డు మీదకు వస్తారు ఖబడ్దార్ అంటూ వాహనాలను వెంబడించి మరి కేసులు కడతారు .ఎందుకంటే ఆ భయం ఉంటేనే నెలవారి మామూలు కరెక్ట్ సమయానికి అందుతాయి కాబట్టి ఇదంతా ఒక పెద్ద ట్రాన్స్పోర్ట్ యజమాని చేతుల మీదుగా నెలవారి మామూలు దందా నడిపిస్తున్నారు. శ్రీకాళహస్తి నుంచి చెన్నై వరకు ఒక రోజుకు వందల మైనింగ్ టిప్పర్లు వెళుతున్నాయి. ఎంతో ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ అధికారులు జోబీలు నింపుతూ అక్రమ మైనింగ్ అధిక రోడ్డులతో వెళుతున్న వాహనాలను విజిలెన్స్ అధికారులు తూతు మంత్రంగా నెలకోసారి మామూళ్లు నెలవారి అందకపోతే

మిగతా 2లో






## ప్రతి పనికి పైసా వసూల్

**లంచం ఇస్తేనే దరఖాస్తులకు మోక్షం**

**ప్రభుత్వాలు మారినా తీరు మారని రెవెన్యూ శాఖ**

**భూ యజమానులను సైతం మార్చేస్తున్న అధికారులు. ప్రశ్నించిన వారిపై ప్రతీకార చర్యలు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా పాలకులు ఎంత మంది మారినా చిట్టమూరు రెవెన్యూ శాఖలో అవినీతి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. ఏ పని జరగాలన్న ఆయా ఉద్యోగులు స్థాయిని,సంబంధిత పనిని బట్టి లంచం డిమాండ్ చేయడం ఆనవాయితీగా మారింది.ప్రభుత్వ శాఖల్లో ముఖ్యమైన రెవెన్యూ శాఖలో అవినీతి పెచ్చుమీరింది.అక్రమార్జనకు వెనుకడుగు వేసేదేలే అన్నట్లు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు.ప్రతి పనికి రేటు నిర్ణయించి డబ్బులు దండుకుంటున్నారని,లంచాలు తీసుకోవడానికి మాత్రం వేరవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ శాఖలో తిష్ట వేసి పాతుకుపోయిన అధికారులు కొందరు ఇష్టారాజ్యంగా జలగళ్లా పీక్కు తింటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.మొత్తం మీద రెవెన్యూ శాఖలో అవినీతి ఊడలు బలంగా నాటుపోయాయి.నిఘా వ్యవస్థ,ఏసీబీ అధికారులు కన్నేయకపోవడంతో ఆశాఖ తీరులో మార్పురావడం లేదు. గతంలో దళారులతో దండుకునే అధికారులు ప్రస్తుతం కార్యాలయాన్ని అడ్డాగా చేసుకుని దందా కొనసాగిస్తున్నరన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి. దుగ్గరాజుపట్నం పోర్టు, పారిశ్రామికంగా చిట్టమూరుకు అవకాశాలున్నాయన్న క్రమంలో భూములకు ప్రాధాన్యత పెరిగింది. మండలంలోని మొలకలపూడి, అరవపాళెం, ఆరూరు, చిట్టమూరు, కోగిలి, ఎల్లూరు, మల్లాం రెవెన్యూ గ్రామాలలో భూసమస్యల పనులపై

మిగతా 5లో



## బంగారం తాపడం పేరుతో రూ.60 కోట్లు స్కాం?

5 లో

నిగ్గు తేల్చాలని జనసేన నేత కిరణ్ రాయల్ డిమాండ్

## ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ముందస్తు ఏర్పాట్లు పరిశీలన



4 లో

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో విదేశి విహాంగాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఫ్లెమింగ్ పెస్టివల్ జనవరి 10, 11, తేదిలలో నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారు.

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

### భారతీయ విజ్ఞాన సమ్మేళనం

## ఏర్పాట్లు పరిశీలన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ వేదికగా ఈనెల 28వ తేదీ నుంచి నాలుగు రోజులు జరగనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ మౌర్య మంగళవారం పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ 'సమగ్ర వికాసానికి భారతీయ చింతన" అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చే 1250 మంది ప్రతినిధులతో భారతీయ విజ్ఞాన సమ్మేళనం వైభవంగా జరుగనుందని తెలిపారు. ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



మిగతా 5లో

### శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**టోకెన్స్ ఉన్న భక్తులకే మొదటి మూడు రోజులు దర్శనం**

**వయోవృద్ధులు, చంటిపిల్లల తల్లిదండ్రులు 10 రోజుల పాటు తిరుమల యాత్ర వాయిదా వేసుకోవాలని టీటీడీ ఈఓ విజ్ఞప్తి**



8 లో



## ఉపాధి హామీ పనులు దర్శించిన చత్తీస్‌ఘడ్ ఈజీఎస్ బృందం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను చతిస్గడ్ కు చెందిన ఈజిఎస్ బృందం మంగళ వారం దర్శించారు. మిట్టకండిగా గ్రామం లోని చంద్రశేఖర్ పొలంలో చవ్విన పారం పాండును, మునిరత్నం నాయుడు పొలంలో నాటిన మామిడి చెట్లను, భారత మిట్ట వద్ద పశువుల నీటి తొట్టెను పరిశీలించారు. కుటుంబాదూర పంచాయతీలో అత్యాధునికంగా నిర్మించిన మ్యాజిక్ డ్రైన్‌ను, గంగిరెడ్డిపల్లి నిర్మించిన గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా భవనాలను, క్రమకండిగ పంచాయితీ కన్వర్జేషన్ క్రింద నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించే సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస్ ప్రసాద్, చంద్రగిరి ఏపీడి రెడ్డప్ప, జిఐఎస్ గుణశేఖర్, ఎంపీడీవో పులిరా సింగ్ ,ఏపీవోలు చంద్రశేఖర రావు, సుజాత, ఈసీ భాగ్యలక్ష్మి, టిఏలు ఆరోగ్య, గోపి పాల్గొన్నారు.



## పంచాయతీ అభివృద్ధి యూనియన్ అధ్యక్షుడిగా బాలసుబ్రమణ్యం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండల పంచాయతీ అభివృద్ధి అధికారుల యూనియన్ అధ్యక్షుడిగా ఎస్.బాలసుబ్రమణ్యం ఎన్నికైనట్లు ఎంపీడీవో ఎల్.పురుషోత్తం తెలిపారు. వెదురు కుప్పం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహిం చారు. ఎన్నికల్లో పంచాయతీ అభివృద్ధి అధికారుల యూనియన్ అధ్యక్షుడిగా ఎస్.బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడిగా ఉమా శంకర్, జనరల్ సెక్రటరీగా ప్రకాష్, జాయింట్ సెక్రటరీగా టి నరేష్, ట్రెజరర్ గా వరలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిన్నబ్బారెడ్డి, గౌరవ సలహాదారులుగా కుమార్, గౌరవ అధ్యక్షుడిగా పి వెంకటేష్, యూనియన్ సభ్యులుగా రాము, మనోహర్, మహేష్, బాబు, దివ్యవాణి లును ఎన్నుకున్నారు. పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని ఎంపీడీఓ సూచించారు.



## పేటలో అక్రమ కట్టడాలపై మున్సిపల్ రియాక్షన్

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటిలో అనుమ తులు లేకుండా నిర్మాలపై మున్సి పల్ కన్నెర్ చేసింది. ఇందులో భాగంగా మంగళవారం సూళ్లూరు పేట పట్టణంలోని అంబెద్కర్ గురు కుల పాఠశాల ఎదురుగా ఉన్న కసారెడ్డిపాలెంలో అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలను మున్సిపల్ కమీషనర్ కె.చిన్నయ్య, ఆదేశాల మేరకు సంబందిత భవన యజమానికి ముంద స్తుగా నోటిసులు జారీ చేసినప్పటికి ఆ యజమాని నుండి స్పందన లేకపోకడంతో మాకు ఉన్న నిబందనలు ప్రకారం చర్యలుతీసుకుంటామని అధికారులు తెలిపారు. పట్టణ ప్రాంతం లో ఎంతటి వారైన నిర్మాణాలు చేపట్టక ముందే మున్సిపల్ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు.






## నేడు జిల్లా సాయి కెరీర్ ఎక్స్‌పో

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో భవిష్యత్ కెరీర్‌పై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్ పోను బుధవారం బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ లో నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్ష ఎ.పి.సి గౌరీ శంకర్రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా మండల స్థాయిల్లో నిర్వహించిన కెరీర్ ఎక్స్ పో కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఇందులో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 రకాల కెరీర్‌కు సంబంధించిన అంశాలు, అవగాహన కల్పించే ఎగ్జిబిషన్లు, డ్రాయింగ్ పోటీలు కెరీర్ డ్రెస్సింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## హెల్త్‌కేర్ ఐటి ఉద్యోగాలపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ, ఫార్మసీ కళాశాల రైజ్ ట్రైనింగ్స్, ఫార్మసీ ఎంపవర్‌మెంట్ సెమినార్ కెరీర్ ఆపర్చునటీ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ఫర్ విమెన్ ఇన్ హెల్త్‌కేర్ ఐటీ అనే శీర్షికపై ఎన్ఎస్ఎస్ 13వ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉపన్యా శులుగా రైజ్ ట్రైనింగ్స్ వ్యవస్థాపకుడుకిరణ్ కుమార్ హాజరై ఇండస్ట్రీకి అవసరమైన స్కిల్స్, లింక్డ్ఇన్ ప్రొఫైల్ మెరుగుదల, ఇంటర్వ్యూ సిద్ధతలో హెల్త్‌కేర్ ఐటీ ఉద్యోగాలపై అవగాహన కల్పించారు.బనా బేటీ కో ఎంప్లాయి కార్యక్రమం ద్వారా మహిళల చదువును ఉద్యోగ అవకాశాలతో అనుసుందనం చేయడం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఫార్మసీ ప్రొఫెసర్ అండ్ హెడ్ ఎస్.జోష్నా రాణి, అసిస్టెంట్ ప్రొఫసర్ అండ్ ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ డీ.సుజాత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ క్వారీలు

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే తనిఖీలు చేస్తున్నారు. ఇక్కడున్నా అన్ని క్వారీలు బడా నాయకులే, కాబట్టి ఏం చేసినా అడిగే అధికారులు లేదంటే అతిశయోక్తి లేదు. క్వారీల నుంచి ప్రతినెల నెలవారి ముడుపులు అధిక లోడుతో వెళుతు న్న వాహన యజమానుల నుంచి ముడు పులు బాగా అందుకుంటు న్న మైనింగ్ విజిలెన్స్ అధి కారులు. ఎక్కడైనా వార్త వచ్చిందంటే మాత్రమే. తనిఖీలు

### మా గోడు పట్టించుకోండి

నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ టన్నేజితో పాటు అతి వేగం వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని కావున నిబంధనలకు విరుద్ధంగా క్వారీలతో పాటు వాహనాలు నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై చర్యలు తీసుకు ని వారి వలన ఇబ్బంది పడుతున్న సంబంధిత గ్రామాల సమస్యలను పరిష్కరించకపోతే తమ నిరసనలను తీవ్రతరం చేస్తామని రాజ గోపాలపురం గ్రామస్తులు హెచ్చరి స్తున్నారు.



లేదంటే ఎంతో ఆనందంగా చిన్నపాటి అపరాధ రుసుముతో అక్కడికక్కడే వాహనాలకు కేసు కట్టాము విడిచి పెట్టాము అంటూ ముందుకు సాగుతున్న విజిలెన్స్ అధికారులు. ఇకపై జిల్లా అధికార యంత్రాంగం నుంచి రాష్ట్ర ఆదాయాన్ని గండి కొడుతున్న మైనింగ్ క్వారీల నుంచి అదిక లోడ్ తీసుకెళ్తున్న ట్రిప్పర్ వాహన యజమానుల నుంచి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని కాపాడవలసినదిగా రాజగోపాలపురం గ్రామస్తులు వాపోతున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా : సీఐ

**వి.కోట, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పలమనేరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వి.కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మద్యం సేవించి వాహ నాలు నడుపుతున్న వ్యక్తుల పైన ప్రత్యేక నిగు ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం సేవించిన వాహనాలు నడిపిన వారిని కేసులు నమోదు చేసి జరిమాణం విధించి కోర్టుకు హాజరు పరుస్తామని ఒక ప్రక్తులను తెలియ జేశారు. భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహ నం నడపడం అత్యంత ప్రమాదకరమని ,ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపి నప్పుడు మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు. రెండవ సారి నేరం చేస్తే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు కాబట్టి వాహన దారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు మరియు రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన వాహనదాలకు తెలియ జేశారు.



## కొబాకు చర్చ్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు




**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం కొబాకు మిట్టలో ది గార్మెంట్ ఇండియా చర్చిలో సెమీ క్రిస్మస్ సంబరాలు పాస్టర్ పుణ్యరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా కొబాక ఎంపీటీసీ గౌరమ్మ పాల్గొన్నారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి వేడుకలు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలానే ప్రతి సంవత్సరం వేడుకలు కొనసాగాలని గౌరమ్మ తెలిపారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా 250 మందికి దుప్పట్లు, చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ వేడుకలో చుట్టు పక్కల గ్రామాలు నుండి విశ్వాసులు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతన్న : భాస్కర్ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమం కోసం ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి రాష్ట్ర నాయకుడు బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా అన్నదాతలకు తెలుగుదేశం పార్టీ తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రజాసేవకుడు పులివర్తి నాని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి , తిరుపతి తుడా చైర్మన్, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు టిడిపి రాష్ట్ర నాయకుడు తిరుపతి తుమ్మలగుంట ఓంశ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రైతులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. రైతుల కోసం రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలైన రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు. రైతుల శ్రమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని భావించే నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు దేశం రుణపడి ఉంది. అన్నదాతలైన రైతుల కష్టం, కృషి వెలకట్టలేనివి. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ , యువనేత మంత్రి నారా లోకేష్ , నిరంతరం కృషి చేస్తున్నారని వారికి శ్రీవారి కృపా కటాక్షములు, శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు.



## అంగన్‌వాడి కేంద్రంలో బాస్ ఫ్రీ క్రిస్మస్ వేడుకలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** రెండవపట్టణ పరిధిలోని నరసింగరావుపేట బాస్ ఆద్వర్యంలో యస్ఆర్ఎ టాకీస్ సమీపంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను గనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 32, 33 అంగనవాడీ సంయుక్త సెంటర్‌లలో బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆద్వర్యంలో మందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతల మద్య సంబరంగా జరిగాయి. బాల బాలికలు క్రిస్మస్ తాత, దైవదూతల వేషదారణలతో నృత్య గానాలతో బాల ఏసును స్తుతించారు. అనంతరం యస్సీ,యస్టి అట్రాసిటికమిటి మాజీ సభ్యులు డాక్టర్ కూరపాటి రవీంద్రబాబు క్రిస్మస్ కేక్ కట్ చేసి పిల్లలకు అందజేసారు. పై కార్యక్రమంలో అంగనవాడి ఉపాద్యాయినులు హెఫ్సిబా, తులసి ఆయమ్మలు దేవసేన, ఫజీర ఆషావర్కర్ మణెమ్మ బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ భాద్యులు యశ్వంత్ సాయి సతీష్ శాంతి పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం రోజున పొలంబాట పట్టిన రేస్ స్కూల్ విద్యార్థులు



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామములోని "రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్"లో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని విద్యార్థులతో పంట పొలాల్లో నిర్వహించారు. విద్యార్థులను వరి పొలముల లోకి తీసుకెళ్ళి రైతు యొక్క గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థుల యొక్క నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య మాట్లాడుతూ... మన 5వ ప్రధాన మంత్రి చరణ్ సింగ్ గారి జన్మదినమైన రోజు జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము, చరణ్ సింగ్ రైతు బిడ్డ మరియు ఆయన చేసిన రైతు ఉద్యమాల వలనే ఈ రోజు రైతులు ప్రభుత్వాల ద్వారా అనేక సదుపాయాలు పొందుతున్నారు అని విద్యార్థులకు మరియు రైతులకి వివరించారు. అంతే కాకుండా అందరూ కూడా సేంద్రియ వ్యవసాయ పద్దతులను అనుసరించి ఈ పర్యావరణాన్ని కాపాడాలని రైతులందరిని కోరారు. ఈ కార్యక్రమములో రేస్ స్కూల్ ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, రైతులు, విద్యార్థులు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## కెపిఎఫ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవం



**చిల్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని తమ్మిన పట్నం, గుమ్మలదిబ్బ గ్రామాల్లో కె.పి.ఎఫ్.పి.సి.ఎల్ ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవంను నిర్వహించారు. జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా తమ్మినపట్నం, గుమ్మలదిబ్బ గ్రామాల్లో రైతు క్షేత్ర స్థాయిలో రైతులు అనుసరిస్తున్న సహజ వ్యవసాయ విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,పశు పోషణకు సంబంధించిన సమగ్ర వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిచయం చేయడం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కె.ఎఫ్.సి.ఎల్ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.

## పిఇఎస్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి నందు పాత రికార్డుల తొలగింపునకు బహిరంగ ప్రకటన

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పి.ఇ.ఎస్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రి నందు 2020 వ సంవత్సరంలో అడ్మిటి కాబడి చికిత్స పొందిన రోగుల వైద్యసేవల రికార్డులను ఆసుపత్రి పాలసీ ప్రకారం తొలగిస్తున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ మరియు మెడికల్ రికార్డుల కార్యాలయం ఓ ప్రకటన లో తెలియ జేసింది. ఆసుపత్రి నందు 2020 వ సంవత్సరంలో అడ్మిట్ కాబడి చికిత్స పొందిన రోగులు తమ యొక్క వ్యక్తిగత మరియు ఒరిజినల్ రికార్డులను కావాలనుకునేవారు ఫిబ్రవరి 15, 2026 వ తేదీ లోపు పి.ఇ. స్ ఆసుపత్రి వైద్య రికార్డుల కార్యాలయం-9959011628 నెంబరు నందు. సంప్రదించి తమ యొక్క వైద్య రికార్డులను పొందగలరని తెలియ జేశారు.

## తెలుగుదేశం కార్యకర్తను పరామర్శిస్తున్న రావిళ్ళ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతొ బాధపడుతూ వైద్యం చేసుకుంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తయ్యని తొట్టంబేడు మండలం అధ్యక్షులు ముని రాజా నాయుడు, కామేష్ యాదవ్, ఢిల్లీ బాబు, బాలాజీ తదితరులు పరామర్శించారు.

## ఎన్జీవో అధ్యక్షుడికి ఘన సత్కారం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడుగా ఎన్నికైన చెంచు రత్నం యాదవ్ ను తొట్టంబేడు మండలం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ చెంచు రత్నం యాదవ్ కు అభినందనలు తెలియజేస్తూ బాధ్యతాహితంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఉద్యోగ సంఘ నాయకులకు ఏపీ ఎన్జిజిఓ సభ్యులకు ఉద్యోగస్తులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా ఆయన కోరుకున్నారు, ఈ సందర్భంగా చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాలగా ఎన్జీవో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా ఉంటూ ఉద్యోగ సంఘాలు నాయకులకు, ఉద్యోగస్తులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఉద్యోగులు సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేశానని అన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి

**- మహిళలపై మహిళల పై లైంగిక దాడులు అరికట్టడం**
**- భృన హత్యలను నివారించాలి**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బాల్యవివాహారాలు చట్టరీత్యా నేరమని ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు నియోజకవర్గస్థాయి సమావేశం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంకటేశ్వరి అధ్యక్షతన మిషన్ శక్తి మిషన్ వాత్సల్య పథకాల అమల గురించి మండల స్థాయి గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి తాసిల్దార్లు ఎంపీడీవోలు సబ్ ఇన్స్పెక్టర్లు ఎంఈఓ లు సిడిపివోలు లేబర్ అధికారి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మహిళా పోలీసులు హెడ్మాస్టర్లు జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్ లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు డిఆర్డిఏ నుండి ఏపీఎంలో మండల సమాఖ్య లీడర్లు మిషన్ శక్తి మిషన్ వాత్సల్య సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘుపతి పోలీసు శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ మంజుల డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ నిర్మల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్యవివాహాల నిర్మూ లనకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు బాలల అక్రమ రవాణాను అరికట్టుటకు బాలలపై మహిళలపై లైంగిక దాడులను నిలుపుదల చేయుటకు బ్రూన హత్యలను అరికట్టుటకు గ్రామ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేయబడిన గ్రామస్థాయి వార్డు స్థాయి బాల్య వివాహాల నిర్మూలన నియంత్రణ కమిటీలు బాలల సంక్షేమ సంరక్షణ కమిటీలు తప్పనిసరిగా సర్పంచ్ అధ్యక్షతన అన్ని శాఖల కు సంబంధించి గ్రామస్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అదేవిధంగా వార్డు స్థాయిలో కౌన్సిలర్ అధ్యక్షతన అన్ని శాఖల కు సంబంధించి అధికారులతో కన్వీనర్‌గా ఉన్న మహిళా పోలీసు సమావేశం ఏర్పాటు చేసి అందులో మహిళలు బాలలకు సంబంధించిన సమస్యల గురించి చర్చించి తగు చర్యలు తీసుకునే విధంగా ప్రతి నెల మొదటి శుక్రవారం మూడవ శుక్రవారం మీటింగ్ నిర్వహించి సమావేశంలో నిర్వహించిన అంశాలను సంబంధిత జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్నటువంటి వన్‌స్టాప్ సఖి సెంటర్ నందు ఫ్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ సదుపాయాన్ని పెళ్లికి ముందు యువకులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతిశాఖ మీద ఉందని తెలిపారు.

## కరెంటోళ్ళ జనబాట'కు శ్రీకారం చుట్టిన ఎస్పీడీసీఎల్ సిఎండి

**-వినియోగదారులతో విద్యుత్ శాఖ మమేకం**
**-పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినోయోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వినూత్నంగా ప్రవేశపెట్టిన 'కరెంటోళ్ళ జనబాట' కార్యక్రమం సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లోని 464 గ్రామాల్లో మంగళవారం ప్రారంభమైంది. ఏపీఎస్పీడీసీఎల్ రూపొందించిన వినూత్న కార్యక్రమం 'కరెంటోళ్ళ జనబాట'ను రాష్ట్ర ఇంధన శాఖామంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈనెల 21వ తేదీన లాంఛనంగా ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. వినియోగదారులకు 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం, లో-వోల్టేజ్ సమస్యను అధిగమించడం, విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడడం, వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి, చిత్తూరు,నెల్లూరు, అన్నమయ్య,కడప,అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సర్కిల్,డివిజన్,సబ్ డివిజన్, సెక్షన్ స్థాయిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ సిబ్బందితో నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోంది.





**పీఎం సూర్యఘర్ పథకం పై అవగాహన**

'కరెంటోళ్ళ జనబాట' కార్యక్రమం సందర్భంగా ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సంస్థ ఉద్యోగులు, సిబ్బంది ప్రాధాన్యత నివ్వాలని సూచించారు.

## ఆరోగ్య సంరక్షణపై దృష్టిసారించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆరోగ్యమే గొప్ప సంపదని, విద్యార్థులు ఆరోగ్య సంరక్షణపై దృషి సారించాలని ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీహరి రావు పిలుపునిచ్చారు. పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల సోషల్ వర్క్ విభాగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ, శ్రేయస్సు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపదని, పరిశుభ్రత, మంచి అలవాట్లు విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. చికిత్సకంటే నివారణే మేలనే విషయం విద్యార్థులు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు శివకుమార్, సెక్రటరీ డాక్టర్ ప్రతీప్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు డా. భారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ దక్షిణ కాళికాదేవి ఆలయానికి విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** లూధియానాకు చెందిన స్వేర్ కార్పొరేషన్ కంపెనీ సీఈఓ ఆర్యమన్ వర్మ శ్రీకాళహస్తి మండలం వెడం గ్రామంలో వెలసిన శ్రీ దక్షిణ కాళికాదేవి దేవాలయం అభివృద్ధి నిమిత్తం రూ.2.5 లక్షలు విరాళం అందజేశారు. వారితో పాటు వారి మిత్రులు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష రెడ్డి, అన్షజైన్, నిపున్ కన్నా, అభిషేక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, గంగి రెడ్డి, మునిరత్నం, కే సురేష్, బాలి రెడ్డి,శేఖర్ రెడ్డి, వరదారెడ్డి, సుబ్రహ్మణ్యం, ఏ సుబ్రహ్మణ్యం, పి వెంకటకృష్ణ, పి చంద్రశేఖర్, తిరుమూలం, సిహెచ్ వెంకటేష్, బాచి, మాతయ్య, కే ముని చంద్ర, వెంకటస్వామి, సుకుమార్ పాల్గొన్నారు.

## కోట, విద్యానగర్‌లో చేపట్టిన బంద్ విజయవంతం

**– బంద్‌కు సహకరించిన వ్యాపారస్తులు, ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు**



**కోట,మేజర్ న్యూస్:** గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలంటూ లేదా గూడూరును జిల్లా చేయాలంటూ కోట, విద్యానగర్ ప్రాంతాల్లో జేఏసీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేసి వ్యాపారులు సహకరించడం జరిగింది. అలాగే విద్యార్థులకు సెలవులు ప్రకటించి తమ మద్దతు గా ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు జేఏసీ నాయకుల రాకతో వారి యొక్క అభ్యర్థన మేర గవర్నమెంట్ హై స్కూల్స్‌కు సెలవు ప్రకటించారు. గూడూరు జిల్లా చేయాలని,లేని పక్షంలో నెల్లూరులో కలపడం కోసం గూడూరు జేఏసీ ఇచ్చిన నియోజకవర్గ బంద్ పిలుపుమేర కోట, వాకాడు, చిట్టమూరు మండలాలు జేఏసీ ఆధ్వర్యంలో కోట, విద్యానగర్ నందు స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ అన్ని రకాల వసతులు వనరులు ఉన్నటువంటి గూడూరుని జిల్లా కేంద్రంగా చేయాలని, నారా చంద్రబాబునాయుడు, లోకేష్ బాబు ఇచ్చిన హామీ మేర గూడూరు ని తిరుపతిలో కలపాలని వారుడిమాండ్ చేశారు. పాలకులు స్పందించిన పక్షంలో ఉద్యమాన్ని గూడూరు జెఏసి పిలుపు మేర ఎక్కువగా ఉద్ధృతం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పునాబాక జనార్ధనం, మీజూరు మాధవ్, మీజూరు మల్లి, జమ్మి ప్రసాద్, పాల మల్లి, పనబాక హేమంత్, బాల సుబ్రహ్మణ్యం అశోక్ కాంబ్లె,భూపాతి సాయి, దార్ల ఏడుకొండలు, కుదురు కోటి,సుబ్బయ్య, ఐవి, రాయపు పోలయ్య,కోటయ్య,అల్లం రమణయ్య, విజయ్ భాస్కర్, వ్యాపార సంఘాలు గునుపూడి నంద, తన్నీరు రత్నయ్య, అంబరీష, శ్రీనివాసులు, గూడూరు కృష్ణ,రమణయ్య, నారాయణ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారమే కరెంటోళ్ల జనబాట లక్ష్యం : డీఈఈ



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** అన్ని విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కారిండమే కరెంటోల్ల జనబాట కార్యక్రమం లక్ష్యమని విద్యుత్ శాఖ కోట సబ్ డివిజన్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన చిట్టమూరులో కరెంటోల్ల జనబాటను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళ,శుక్రవారాలలో మండలంలో క్రింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తారన్నారు. 11కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించి చెట్ల కొమ్మల తొలగింపు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు, వేలాడుతున్న తీగల సరిచేయడం, విద్యుత్ సంబంధిత భద్రతా చర్యలు చేపట్టి, వినియోగదారులకు నిరంతర,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం,విద్యుత్ నష్టాలను అరికట్టి, కిందకు వేలాడుతున్న తీగలు, వాలిపోయిన స్తంభాలు, ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి మరమ్మతులు చేయడం, అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెల ఎత్తులు పెంచి, ఫెన్సింగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రూప్ ఆఫ్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం, స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించి,స్మార్ట్ మీటర్లపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపిన డిఈఈ చిన్నయ్య వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఏపీఎస్‌పీడీసీఎల్ నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని కోరారు.అనంతరం స్థానికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను సంబంధిత యాప్‌లో నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీదూరు కోటయ్య,విద్యుత్ లైన్మెన్లు మాబన్న, ముస్తాక్, జేఎల్‌ఎం వెంకటరమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ముందస్తు ఏర్పాట్లు పరిశీలన

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో విదేశి విహాంగాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఫ్లెమింగ్ పెస్టివల్ జనవరి 10, 11, తేదిలలో నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి ఆధ్వర్యంలో మంగళవారం నియోజక పరిధిలోని పర్యాటక కేంద్రాలైన తడ మండలం బి.వి. పాళెం, నేలపట్టు, సూళ్లూరుపేట ప్రభుత్వ కళాశాల మైదానం ను స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లును గూర్చి పరిశీలించారు. సూళ్లూరుపేట, ఈ. హారిక, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వైల్డ్ లైఫ్, సూళ్లూరుపేట, డాక్టర్ రమణ ప్రసాద్, రీజనల్ డైరెక్టర్, ఏపీటూరిజం మరియు డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్–తిరుపతి, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్– నాయుడుపేట వారితో కలిసి పరిశీలించి, ముందస్తు ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో, తహసిల్దార్– సూళ్లూరుపేట, మున్సిపల్ కమిషనర్ – సూళ్లూరుపేట, ఎంపీడీవో– ఈవెంట్ నిర్వహణ విబ్రి మీడియా హైదరాబాద్ పాల్గొనడం జరిగింది.



## వెంకటబ్రహ్మానాయుడుకు డాక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఎస్వీయూ ఒప్పంద అధ్యాపకులు దేవినేని వెంకట బ్రహ్మానాయుడుకు డాక్టర్ ప్రదానం చేస్తున్నట్టు అన్నా మలై విశ్వ విద్యాలయం డైరెక్ట్ రేట్ అఫ్ అకాడమిక్ రీసెర్చ్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



ఆయన అన్నా మలై విశ్వవిద్యాలయ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకుడు ఆచార్య ఆర్.తమిల్ సెల్వన్, ఎస్వీయూ అధ్యాపకుడు ఆచార్య సి.హెచ్.చెంగయ్య సహ పర్యవేక్షణలో "మైక్రోగ్రిడ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పవర్ క్వాలిటీ, నియంత్రణ వ్యూహాలు" అనే సిద్ధాంత వ్యాసంను సమర్పించారు. ఇందుకుగాను బ్రహ్మానాయుడు డాక్టరేట్ అందజేసినట్లు పేర్కొన్నారు. బ్రహ్మానాయుడుకు ఎస్వీయూ అధ్యాపకులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీవారి సేవలో సినీ కథానాయకుడు రిషబ్ శెట్టి

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ కథానాయకుడు రిషబ్ శెట్టి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామసమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల రిషబ్ శెట్టిని చేసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. ఫొటోలు దిగేందుకు భక్తులు క్యూ కట్టారు.



## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ హయాంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చాం. ఉపాధి హామీ పథకంలో కేంద్రం వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించడం సరికాదు.గతంలో 16 లక్షల కోట్లుగా ఉన్న కేంద్రం ఆదాయం, ప్రస్తుతం 40 లక్షల కోట్లకు పెరిగింది.అన్ని వస్తువుల పై 18 శాతం జీఎస్టీ వేసి కేంద్రం తన ఆదాయాన్ని భారీగా పెంచుకుంది. ఎఫ్.ఆర్.బి.ఎం నిబంధనల వల్ల రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది.ఉపాధి హామీ పథకంలో రాష్ట్రాలు 40 శాతం భరించాలంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన కష్టమవుతుంది. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకం పేరును కేంద్రం మార్చడం బాధాకరం.కొత్త పేరు కావాలంటే కేంద్రం కొత్త పథకాన్ని తీసుకురావాలి.ఉపాధి హామీ పథకానికి కేంద్రం వాటాను తిరిగి 90శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నామని మంత్రి తెలిపారు.



## శ్రీవారి సేవలో రాష్ట్ర మంత్రులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పలువురు రాష్ట్ర మంత్రులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి అనగానీ సత్య ప్రసాద్‌లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు, అదనపు వెంకయ్య చౌదరి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## నేదురుమల్లిని కలసిన నాయకులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కమిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఆఫ్ మాజీ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని పలువురు వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు . సోమవారం మండల కేంద్రమైన వాకాడులో నేదరమల్లి నివాసంలో నాయకులతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో నాయకులు ఉండాలని సూచించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇప్పటి నుండే పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలతో మమేకమై ఉండాలన్నారు. టిడిపి చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో టిడిపి ప్రభుత్వం విఫలమైందని తెలపాలన్నారు, వైకాపా జననేత త్వరలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసే పాదయాత్రతో టిడిపి పార్టీ అడ్రస్ లేకుండా గల్లంతవుతుందన్నారు. ఇప్పటినుండి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసిక సమిష్టి కృషితో పార్టీ కోసం సైనికుల్లాగా పనిచేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర వైకాపా నాయకుడు దామోదర్ రెడ్డి, సర్పంచ్ సిద్దారెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు, నాయకులు నాగూర్ రెడ్డి, వాకాటి రవికుమార్, గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.



# ప్రతి పనికి పైసా వసూల్

(మొదటిపేజీ తరువాయి)

చాలామంది కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ఇదే అదునుగా పట్టాదారు పాసు పుస్తకం నుంచి మ్యుటేషన్లు,సర్వేలు చేసేందుకు ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి దండేస్తున్నారు. భూ సమస్య ఉందంటూ మండలంలోని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్తే ఓ పట్టాన ఫైలు ముందుకు కదలడం లేదు. అడిగినంత ఇస్తేనే పని చేస్తున్నారు లేకుంటే కాలం గడుపుతూ, కొర్రీలతో మూలకు చేరుస్తున్నారు. మండల కేంద్రమైన చిట్టమూరు, మేజర్ పంచాయతీలైన గునపాడు, మొలకలపూడిలకు ఇన్చార్జి వీఆర్ఓలు బాధ్యతలు నిర్వహిస్తున్నారంటే రెవెన్యూ శాఖలో నిర్లక్ష్యం ఏ స్థాయిలో పేరుకు పోయిందో, అధికారుల అవినీతి స్థాయి ఏ పాటిదో ఇట్టే అర్థమవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇన్చార్జి వీఆర్వోలు ఉన్న రెవెన్యూ పంచాయతీలను ఆనుకుని పలు భూ సమస్యలు,అత్యధిక ప్రభుత్వ భూములు ఉన్న 8 మేజర్ రెవెన్యూ పంచాయతీలలో యదేచ్ఛగా అధికార అడ్డగోలు భూదోపిడీ జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను కొల్లగొట్టేందుకు ఇన్చార్జీలతో సరి పెట్టడం భూదోపిడీలో కొత్త ఎత్తుగడని ప్రచారం జరుగుతోంది. మండల రెవెన్యూ కార్యాలయంలో ఏ చిన్నపని ఉన్నా వీఆర్వోలు, మండల సర్వేయర్ల ద్వారానే జరగాలి. దీంతో పాటు తహసిల్దారుకు అందిన ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ఆ అధికారులదే. ఇదే అదునుగా చూసుకుని రైతులు, భూ యజమానులు దగ్గర్నుంచి అందినకాడికి దోచుకుంటున్నారని భూ సమస్యలు ఎదుర్కొంటున్న వారు మేజర్‌న్యూస్ ఎదుట వాపోయారు. రెవెన్యూలో ఇప్పటికే పేరుకుపోయిన సమస్యల మాటేమో గాని ప్రభుత్వాలు మారిన ప్రతిసారి సామాన్య,పేద,మధ్యతరగతి భూయజమానులు కార్యాలయాలు చుట్టూ తిరిగుతూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శిస్తున్నారు. భూ యాజమాన్య హక్కుల కల్పనలో ప్రభుత్వాలు అజమాయిషి, అధికారుల్లో పారదర్శకత, చిత్తశుద్ధి లోపిస్తుండడం భూ యజమానులకు నిత్యంకష్టాలు తప్పడం లేదని వాపోతున్నారు. భూ యజమానుల హక్కులు, భూముల రక్షణకు శాశ్వత చట్టాలు తీసుకు వచ్చి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. మండలంలోని ఈశ్వరవాక రెవెన్యూలో సర్వే నెంబర్ 450లో అగ్రిమెంట్ చేసుకున్న భూమిపై ఫిర్యాదు చేసినా ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుని మ్యుటేషన్ చేసేశారు.అదే గ్రామానికి చెందిన మరొకరు రెవెన్యూ అధికారుల తప్పిదాలను ప్రశ్నించినందుకు వాళ్ళ భూములను బ్లాక్లిస్టులో పెట్టారు. భూములకు సంబంధించి రెండు వర్గాల మధ్య ఏర్పడిన వివాదాల్లో అధికారులు జోక్యం చేసుకుంటున్నారు. ఎవరు ఎక్కువ డబ్బిస్తే వారికి మ్యుటేషన్లు, ఆన్లైన్లో పేర్లు నమోదు చేస్తున్నారు.ప్రతి పనికి రేటు నిర్ణయించి అధికారులు ఎక్కువ మొత్తంలో ఎవరు ఇస్తే వారికి పనిచేస్తుండడం ఇక్కడ పరిపాటిగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ తంతు అంతా రెవిన్యూ కార్యాలయంలో ఓ వ్యక్తి కనుసన్నల్లో జరుగుతోందని బాధితులు ఆరోపిస్తున్నారు.

# బంగారం తాపడం పేరుతో రూ.60 కోట్లు స్కాం?

### నిగ్గు తేల్చాలని జనసేన నేత కిరణ్ రాయల్ డిమాండ్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** గత వైసిపి పాలనలో తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలోని గోపురానికి బంగారు తాపడం పేరుతో సుమారు 50కిలోల బంగారం వరకు మాయం చేశారని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఆరోపించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశం



లో ఆయన మాట్లాడుతూ బంగారు మాయం అవడమే కాకుండా ఆలయంలో ఉన్నటువంటి 36 పురాతన కంచు విగ్రహాలు కూడా మాయం అయ్యాయని అవి ఎక్కడున్నాయో నిగ్గు తేల్చాలన్నారు. గోవిందస్వామి ఆలయంలో బంగారం స్థాపన పనులను తిరుపతికి చెందిన జ్యోతి అనే మహిళ ద్వారా చెన్నైకి చెందిన ఇద్దరు ముస్లిం వ్యక్తులకు అప్పగించారని,అయితే వారు పనులు సరిగా చేయకుండా తాపడం పనులకు టిటిడి కేటాయించిన 100 కేజీల బంగారంలో కొంత నొక్కేసినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో పాత్రధారులు, సూత్ర దారులు ఎవరో తేల్చాల్సి ఉందన్నారు. అప్పట్లో వ్యవహారం బయటకు పొక్కి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిందని,అయితే అధికారంలో ఉన్న వైసిపి నాయకులు టీటీడీ అధికారులు కుమ్మక్కై కేసు లేకుండా చేశారని మండిపడ్డారు.50 కిలోల బంగారం విలువ ప్రస్తుతం మార్కెట్‌రేట్ ప్రకారం సుమారు రూ.60కోట్లు ఉంటుందని, ఇది వైసిపి హయా ముజ్ఞు అతిపెద్ద స్కాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని తమ జనసేన అధినేత,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే ప్రస్తుత టీటీడీ పాలక మండలి చైర్మన్ బిఆర్.నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్‌లను కలిసి సమగ్రదర్యాప్తు జరిపించాలని కోరుతామన్నారు.

# భారతీయ విజ్ఞాన సమ్మేళనం ఏర్పాట్లు పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానవక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సర్ సంఘచాలక్ పరమ పూజనీయ మోహన్ భగవత్ జీ రానున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలియజేశారు. ఈ సమ్మేళనంలో 900 మంది ప్రతినిధులు శాస్త్రసాంకేతిక రంగాలలోని నూతన ఆవిష్కరణలు, భారతీయవిజ్ఞాన వైభవం గురించి తమ పరిశోధనాత్మకమైన ఆలోచనాత్మకమైన పరిశోధనాపత్రాలను, పోస్టర్స్ నన్ను సమర్పించనున్నారని తెలిపారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో శాస్త్రవేత్తలతో ఆసక్తికరమైన చర్చా కార్యక్రమాలు, ముఖాముఖి, సైన్స్ బుక్ ఫెయిర్, సైన్స్ మ్యాజిక్ షో, స్కూల్ విద్యార్థులకు ప్రత్యేకపోటీలు, భారతీయతని చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని భద్రతా ఏర్పాట్లు పక్కాగా నిర్వహిస్తున్నామని తెలిపారు.



# మీ ప్రాణాలు.. మీ చేతుల్లోనే

### ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌ధారణ తప్పనిసరి... టూ టౌన్ సీఐ నెట్టి కంఠయ్య

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** వాహనాలు నడిపే వారి ప్రాణాలు వారి చేతుల్లోనే ఉందని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని టూ టౌన్ సీఐ నెట్టి కంఠయ్య పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక దర్గా కూడలి వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు చిత్తూర్ డీఎస్పీ సాయినాథ్ నేతృత్వంలో సీఐ నెట్టికంఠయ్య హెల్మెట్‌ధారణపై వాహన చోదకులకు అవగాహన తోపాటు నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ వాహన చోదకుల ప్రాణాలు వారి చేతుల్లోనే ఉందని వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలతో పాటు వారి ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ ధారణ కచ్చితంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే వాహనాలు నిడిపేటప్పుడు అతి వేగాన్ని నియంత్రించుకొని వాహనాలను నడిపినప్పుడే ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువ ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హెల్మెట్ ధారణపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అందులో భాగంగా చిత్తూర్ టూ టౌన్ పరిధిలో ప్రతిరోజు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహన చోదకులను ఆపి హెల్మెట్ ధరించడం ద్వారా జరిగే లాభాలను అలాగే హెల్మెట్ ధరించకపోతే జరిగే అనర్థాలపై కూడా వాహన చోదకులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ప్రమాదంలో ఎలాంటి అసంభవం జరగక ముందే ముందస్తు జాగ్రత్తలు ప్రతి ఒక్కరు విధిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చిత్తూర్ టూ టౌన్ పరిధిలో నేరాల నియంత్రణపై డేగ కళ్ళతో ప్రతిరోజు గట్టి నిఘ పెట్టడం జరిగిందన్నారు. ఎక్కడ గాని సంఘ విద్రోహ చర్య లు చోటుచేసుకున్న, అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిసిన తక్షణం పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే టూ టౌన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవసర మైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాత్రి సమయాలలో తమ సిబ్బంది ద్వారా గస్తీని పెంచడం జరిగిందని అన్నారు. వీటితోపాటు నగరంలో ప్రభుత్వం రద్దు చేసిన లాటరీ విక్రయాలపై, మారక ద్రవ్యాల అమ్మకాలపై ఉక్కుపాదం మోపడం జరిగిందని టూ టౌన్ పరిధిలో నేరాలు తగ్గుముఖం పడుతోంద న్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్‌తో పాటు టూ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

### సిఎంసి వెల్లూరు, చిత్తూరు క్యాంపస్ మధ్య పీపీపీ ఒప్పందం... జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరములో సి.ఎం.సి. వెల్లూరు, చిత్తూరు క్యాంపస్ మధ్య పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ విధానంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రభుత్వ తరపున జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సి.ఎం.సి. తరపున డైరెక్టర్ డా. విక్రమ్ మ్యాథ్యూస్ ఒప్పందంపై సంతకాలు చేశారు.



ఈ ఒప్పందం ప్రకారం మిట్టూరు వార్డులో ఉన్న ప్రభుత్వ పాత ప్రసూతి కేంద్రంలో సి.ఎం.సి. చిత్తూరు క్యాంపస్ వైద్యులను నియమించి అవుట్‌పేషెంట్ చికిత్సలు, వైద్య సలహాలు, చికిత్స సమన్వయ సేవలను అందించనుంది. అలాగే పట్టణ పరిసరాల్లోని సేవల లేమితో బాధపడుతున్న స్లమ్ ప్రాంతాలు, చేరుకోవడం కష్టమైన ప్రాంతాలకు మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా వైద్య సేవలను విస్తరించనుంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ ప్రాథమిక వైద్యసేవల ప్రమాణాలను పెంపొందించేందుకు ఇది ఒక నూతన ముందడుగు అని తెలిపారు. ప్రజారోగ్య రంగంలో ఇలాంటి వినూత్న భాగస్వామ్యాలకు ప్రభుత్వం సంతోషంగా ముందుకు వచ్చి మద్దతు ఇస్తోందని, భవిష్యత్తులోనూ ఈ తరహా కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని అన్నారు. అదే విధంగా సిఎంసి డైరెక్టర్ డా.విక్రమ్ మ్యాథ్యూస్ మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య సేవలు అందించడమే సి.ఎం.సి. ప్రధాన లక్ష్యమన్నారు. ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వంతో కలిసి పనిచేసే అవకాశం లభించడం ఆనందకరమని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో వేగంగా పెరుగుతున్న డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి సంక్రమణ కాని వ్యాధులు ప్రధాన ప్రజారోగ్య సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో ఈ భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సమయానుకూలంగా, అవసరానుగుణంగా చికిత్స అందడంతో పాటు నిరంతర చికిత్సకు మరింత భరోసా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సుధారాణి, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. లోకేష్, సి.ఎం.సి. చిత్తూరు క్యాంపస్ చెందిన అసోసియేట్ డైరెక్టర్ డా.ఉదయ్ జకారియా, మెడికల్ సూపరింటెండెంట్ డా.ఐ.రాజేష్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. దోరోథీ లాల్, ఐసీఎంఆర్ ప్రాజెక్ట్ సైంటిస్ట్ డా. లోకేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అశ్విన్ హాజరయ్యారు.

## ఆయన సేవలు ప్రశంసనీయం : విసి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలో మంగళవారం కిసాన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ డాక్టర్ జేవి.రమణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశ 5వ ప్రధానమంత్రిగా పనిచేసిన చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది కిసాన్‌దివస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రైతుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ వ్యవసాయ దాని అనుబంధ పరిశ్రమైనల పాడి పరిశ్రమ, ఆహార భద్రతను మరింతగా ప్రోత్సహించారన్నారు. పశు ఉత్పత్తుల ద్వారా పేత రైతులకు జీవనోపాధి, ఆర్థిక స్థిరత్వం లభిస్తుందన్నారు. పాడి పరిశ్రమల వలన పాల ఉత్పత్తి, ఇతర జీవాల పెంపక వలన మాంస ఉత్పత్తి లాభసాటి పరిశ్రమలుగా ముందుకు సాగుతున్నాయన్నారు. గ్రామీణ మహిళా రైతులకు కుటీర పరిశ్రమగా పెరటికోళ్ల పెంపకాన్ని ఒక అదుతేమైన మార్గంగా ఆయన సూచించారు. అనంతరం వేడుకు ముగింపులో పశుపోషణ, పాల ఉత్పత్తిలో విశేష ప్రతిభను కనబరిచిన ఇద్దరు మహిళా పాడి రైతులను వీసీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డెయిర్ సైన్స్ డీన్ డాక్టర్ నాగేశ్వరరావు, పశువైద్య శాస్త్ర డీన్ డాక్టర్ సురేష్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ శ్రీలత, డీన్ ఆఫ్ స్టూడెంట్ డాక్టర్ వైకుంఠరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆదిలక్ష్మమ్మ, డెయిర్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ గంగరాజు, పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందిస్తున్నారు

- సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ అండగా నిలుస్తున్నారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు సేవా తత్పరతను కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- ఏడుగురు ఆర్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సీఎంకు,చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు, కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ..,ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందిస్తున్నారని, ఇది చంద్రబాబు సేవా నిరతికి నిదర్శనం అని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. వివిధ కారణాలు, పలు రకాల వ్యాధులతో ఆసుపత్రుల పాలై, ఆర్థికంగా చితికి పోయిన ఆర్తులకు అండగా నిలుస్తున్నారని ఎంపీ చెప్పారు. చిత్తూరు ఎంపీ సిఫార్సుతో.., ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 7,52,780 లక్షల రూపాయల విలువైన చెక్కులను మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్ళతో కలిసి ఆర్తులకు అందించారు. ఎంపీ దగ్గుమళ్ళ, వారి కుటుంబ నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న వారికి కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని భరోసానిచ్చారాయన. మానవీయతకు పెట్టింది పేరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న ఆర్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్వీయూలో మత సామరస్యాని కాపాడాలి

- బజరంగ్ దళ్ కవ్వింపు చర్యలు తిప్పికొట్టిన విద్యార్థి సంఘాలు
- దాడికి పాల్పడ్డ బజరంగ్ దళ్ పై కేసు నమోదుకు రిజిస్టర్ భూపతి నాయుడు ఆదేశాలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విద్యను నిలయమైన ఎస్వీయూలో మత సామరస్యని కాపాడాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రకాశం భవనం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో లౌకిక విలువలను ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంట తాత వేషధారణలో ఉన్న పరిశోధక విద్యార్థి అశోక్ కుమార్‌ను బయట వ్యక్తులైన భజరంగ్ దళ్ కార్యకర్తలు అడ్డుకుని కవ్వింపు చర్యలకు పాల్పడగా, విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా ప్రతిఘటించారు. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, అక్కడ కూడా పెద్ద సంఖ్యలో భజరంగ్ దళ్ కార్యకర్తలు చేరి ఉద్రిక్తత సృష్టించారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తర్వాత విద్యార్థి సంఘాలు వర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి విద్యార్థులపై దాడులకు పాల్పడిన బయట వ్యక్తులపై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. దీనిపై స్పందించిన రిజిస్ట్రార్ భూపతి నాయుడు, యూనివర్సిటీ ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జరిగిన సంఘటనపై ఎస్వీయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు పంపారు. ఈ సందర్భంగా మాట్లాడిన విద్యార్థి సంఘాల నాయకులు, ప్రభుత్వ యూనివర్సిటీలు లౌకిక భావజాలాన్ని బలపరుస్తూనే ఉంటాయని, మతోన్మాద శక్తుల నుంచి విద్యా సంస్థలను కాపాడటం కోసం విద్యార్థి ఉద్యమాలు ఎప్పుడూ ముందుంటాయని తెలిపారు. ఇందులో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ రవి, ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ ఇంచార్జ్ చిన్న, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్ వైయస్సార్ విద్యార్థి విభాగం వర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నెల్స వ్యవస్థాపకులు సుందర్ రాజు, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి జెన్నీ మల్లికార్జున, జిఎన్ఎస్ వ్యవస్థాపకులు శివ శంకర్ నాయక్, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి హక్కుల సంఘం అధ్యక్షులు ముని, నిఘా నేత్ర హరికృష్ణ నాయక్‌లు, బీసీ ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, నాయకులు వినోద్, నరసన్న, చక్రి, శ్రీకాంత్, తిరుమలేష్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తా : ఎమ్మెల్యే అమర్



**పలమనేరు మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ అంకితభావంతో పార్టీ కోసం పని చేస్తానని చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షణ్ముగ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మొట్ట మొదటి సారి స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాన్య కార్యకర్తకు తగిన గుర్తింపును ఇచ్చే పార్టీ తెలుగుదేశమని అందుకు తనకు జిల్లా పదవి దక్కడమే నిదర్శనమన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి కట్టబెట్టిన పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. ఇక ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తనకు సహకరించిన జిల్లాలోని ఎమ్మెల్యేలందరి చేత శభాష్ అనిపించుకొనేలా పని చేసి పార్టీ పటిష్టతకు పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు గణేష్, ఏలూమలై, బాల్ రెడ్డి, లక్ష్మీపతి, మహేష్, గోపాల్, పీ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు ఎస్ఐగా సాయినాథ్ చౌదరి బాధ్యతలు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు సబ్ ఇన్స్పెక్టర్ గా సాయినాథ్ చౌదరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.పరిపాలన సౌలభ్యంలో భాగంగా జిల్లాలో కొందరు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వులు జారీసే చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రామస్వామిని తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్కు బదిలీ చేయగా,తిరుచానూరు ఎస్సైగా పనిచేస్తున్న సాయినాథ్ చౌదరిని సత్యవేడు సబ్ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేయడం జరిగింది.ఈ క్రమంలో సత్యవేడు నూతన ఎస్ఐగా సాయినాథ్ చౌదరి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడా కూడా అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం నూతనంగా ఆరుద్ర నక్షత్రంలో వస్త్ర సేవ పూజ ప్రారంభించడం జరిగిందని దేవస్థానం అధికారులు తెలిపారు. ఆరుద్ర నక్షత్రంలో వస్త్ర సేవలో పాల్గొన్నా భక్తులు కుటుంబంతో సహా పాల్గొనవచ్చు, ఈ సేవలో పాల్గొన్న భక్తులు స్వామికి తొమ్మిది ఇంటి ఐదు పట్టు పంచలు, స్వామికి ఆరు అడుగులు పూలమాల, పూజా సామాగ్రి, 5000 రుసుం దేవస్థానంనకు చెల్లించాలి. ఈ పూజ చేసుకున్న భక్తులకు స్వామి ప్రసాదంగా స్వామి పట్టు శేష వస్త్రం లడ్డు వడ కొబ్బరికాయ అన్న ప్రసాదం స్వామి విభూది బ్యాగు ఇవ్వబడును అని అన్నారు.

## ఉత్తమ శాస్త్రవేత్తగా డాక్టర్ శోభామణి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అనంతపురంలో జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలో ఎక్స్‌టెన్షన్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శోభామణికు ఉత్తమ శాస్త్రవేత్త అవార్డుతో సత్కరించారు. పరిశోధన రంగంలో ఆమె గత కొంత కాలంగా విశేష సేవలను అందిస్తూ వస్తున్నారు. అమె సేవలను గుర్తించిన నిర్వాహుకులు మంగళవారం ఉత్తమ పరిశోధన శాస్త్రవేత్త అవార్డుతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మొక్కల జనన విభాగంలో ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ జాన్‌కు ఉత్తమ శాస్త్రవేత్త అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, సిబ్బందిని వారిని శుభాకాంక్షలను తెలియజేశారు.

## సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్లో ఎస్వీయూ ఛాంపియన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చెన్నైలోని హిందూస్థాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వేదికగా మంగళవారం జరిగిన 39వ సౌత్ ఇండియన్ యూత్ ఫెస్టివల్– 2025లో ఎస్వీయూ అత్యున్నతమైన ప్రతిభ కనబరిచి ఫైనార్ట్స్ క్యాటగిరీలో ఓవరాల్ ఛాంపియన్ ను కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో రాణించి వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు, రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు అభినందనలు తెలియజేశారు. కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ ఆధ్వర్యంలో ఈ ఫెస్టివల్లో పాల్గొన బృందం సౌత్జోన్ ట్రోఫీని కైవసం చేసుకోవడం గర్వనీయమని అధికారులు, వర్సిటీ విద్యార్థులు అభినందించారు.





## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ

- స్వాగతం పలికిన ఈవో టి బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవలాల్ ఐఏఎస్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం విచ్చేశారు. దేవస్థానం సమావేశం మందిరంలో ఆలయంనకు సంబంధించి వివిధ అంశాలపై దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఈ బాపిరెడ్డి, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవస్థానంలో ఆన్లైన్ ద్వారా భక్తులకు టికెట్లు జారీ చేయుచున్న వివిధ సేవలు కౌంటర్లను కార్యనిర్వాహణాధికారితో కలిసి పరిశీలించారు. అనంతరం ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడం జరిగింది. సదర్ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, హేమమాలిని ఏ ఈ ఓ, లోకేష్ బాబు ఏఈఓ పర్యవేక్షకులు నాగభూషణం, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ కరుణాకర్ గురుకుల్, ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను పకృతి వ్యవసాయం వైపు మళ్ళించే బాధ్యత ఐసిఆర్పిలదే

- పకృతి వ్యవసాయం జాతీయ మిషన్ సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఆరోగ్యకరమైన ఆహారం కోసం రైతులను పకృతి వ్యవసాయం వైపు మళ్ళించే బాధ్యత సంబంధిత ఐసిఆర్పి లేదేనని ఎంపీడీవో చంద్రశేఖర్ స్పష్ట చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రైతుసాధికార సంస్థ,మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయం జాతీయ మిషన్పై సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎంఈఓ రవి, మండల పరిషత్తు పరిపాలన అధికారి త్రివిక్రమరావు, వ్యవసాయ ఏవో మురళి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులు వినియోగించి పంటలు సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గుతుందన్నారు. అయితే రసాయన ఎరువులు, పురుగుమందులు అధికంగా వినియోగించడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం అందే అవకాశాలు లేవన్నారు.పైగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకపోవడం వల్లే ప్రస్తుతం డయాబెటిస్ వ్యాధి ప్రబలుతున్నట్టు ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో పకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్స్ ప్రభాకర్,వెంకటేశులు,ఎఫ్ఎంటిలు నిర్మల,కుమార్, మహేశ్వరి,మునస్వామి,బిఆర్పిఎంటి సత్యనారాయణ, ట్రైనర్ సింధుజ,ఐసిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు. పకృతి వ్యవసాయం అధికారులు పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అధికారుల ఆదేశాలు కూడా బేఖాతరు చేయడంపై విమర్శలకు దారి చేస్తోంది. దీనిపై జిల్లా అధికారుల స్పందించాల్సి ఉంది.

## ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు




**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో సోమవారం జరిగిన ప్రీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆనందంగా ఉత్సహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ బి.సి. నాగరాజ్, చైర్ పర్సన్ శాంతనాగరాజ్, సెక్రటరీ సాగర్ రాజ్ లు హాజురయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ బీసీ నాగరాజు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుక ద్వారా ప్రేమ, ఐక్యత, సేవా భావం అనే క్రిస్మస్ సందేశాన్ని అందరికీ చేరవేశారు. ప్రిన్సిపాల్ విమల విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రాంగాణాన్ని క్రిస్మస్ అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు క్రిస్మస్ పాటలు పాడి, నాటకాలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నాయి. శాంటా క్లాస్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.అనంతరం అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకును కట్ చేసి అందరికి పంచి పెట్టీ సంబరాలను విజయవంతంగా ముగించారు.

## భూముల రీ సర్వేపై బొమ్మరాజుపల్లిలో గ్రామసభ

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** నాలుగో విడత రీ సర్వే 2026జనవరి రెండవ తేదీ నుండి రైతుల భూములు రీసర్వే చేయబడతాయని పెద్దపంజాణి తాహసిల్దార్ హనుమంతు పేర్కొన్నారు. మంగళవారం బొమ్మరాజుపల్లి గ్రామంలో నాలుగో విడత భూముల రీ సర్వే గురించి రైతులతో గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వే 2026జనవరి రెండో తేదీ నుంచి చేయనున్నామని, రైతులందరూ వారి భూములకు సంబంధించిన దస్తావేజులు, లేటెస్ట్ వన్ బి, పాస్బుక్ , బ్యాంక్ పాస్ బుక్ , ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు 2 కలర్ ఫోటోలతో వారి భూముల వద్ద హాజరవ్వాలని తాసిల్దార్ తెలిపారు. పట్టాదారులు ఎవరైనా చనిపోయి ఉంటే వారి వారసుల పేరిట పాస్బుక్ మార్చుట కొరకు సచివాలయంలో తగిన ఆధారాలతో ,మ్యుటేషన్ కోరకు అప్లై చేసుకోవాల్సిందిగా కూడా గ్రామసభలో తాహసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బొమ్మరాజు పల్లి గ్రామరైతులు, సర్పంచి, ఎంపీటీసీ ,ఆర్ఎస్ డీటి ,రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి పాల్గొన్నారు.



## 28 న ర్యాంకర్స్ అకాడమీ ప్రాంగణంలో గణిత ప్రతిభా పరీక్షలు

**కుప్పం, మేజర్ న్యూస్:** ర్యాంకర్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులలో విజ్ఞాన శాస్త్ర గణిత నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న "శ్రీ శ్రీనివాస రామానుజ మ్యాథ్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్" నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ గణిత ప్రతిభా పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని పత్రికా సమావేశం ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యా రంగంలో విశేష సేవలు అందించిన ప్రముఖ ఉపాధ్యాయులు నగరంలో విశేషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ గణిత ప్రతిభా పరీక్షను డిసెంబరు 28వ తేదీన ర్యాంకర్స్ అకాడమీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు 5వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతుల వారీగా ప్రథమ బహుమతి రూ. 15,000, ద్వితీయ బహుమతి రూ. 10,000,తృతీయ బహుమతి రూ. 5,000లతో పాటు ప్రశంసా పత్రాలు అందజేస్తామని తెలిపారు.అధిక సమాచారం కోసం 9966742444,9392665774,8179122028 నంబర్లకు వాట్సాప్ లేదా ఫోన్ ద్వారా సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 30 మాత్రమే.

## చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎస్ఐ అశ్విత నారాయణ మాట్లాడుతూ గంజాయి, లాటరీ, పేకాట, కోడిపందెలు నిర్వహించడం, మహిళలను, వేదించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పనులను చేసుకుంటు సమాజంలో మంచివారుగా జీవించాలని కోరారు. ఎవరైన చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు . చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పిఎంకే అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లేఔట్ నిర్మాణం పై రైతులతో గ్రామసభ



**కుప్పం,మేజర్ న్యూస్:** గుడిపల్లి మండల పరిధిలోని గుండ్లసాగరం గ్రామపంచాయతీ పరిధిలో పిఎంకే – అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రతిపాదిత లేఔట్ నిర్మాణానికి సంబంధించి రైతులతో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో లేఔట్ ప్రణాళిక వివరాలు, భూముల వినియోగ విధానం, రైతులకు కలిగే ప్రయోజనాలు, పరిహారం అంశాలు, భవిష్యత్ మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులు కలిసి రైతులకు పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు వివరించారు.రైతులు తమ సందేహాలు, అభిప్రాయాలు, సూచనలు వెల్లడించగా, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు రైతులకు న్యాయం జరిగే విధంగా లేఔట్ రూపకల్పన చేపడతామని, పారదర్శకతతో ప్రక్రియ కొనసాగుతుందని సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మధుసూదన్, తెలుగుదేశం పార్టీ గుడిపల్లి మండల అధ్యక్షులు సుబ్బు, టీఎం బాబు, కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ ,వేణుగోపాల్, సర్పంచ్ నాగరాజ్, షణ్ముగం, భాస్కర్, రాఘవ, బాలగంగాధర్, అమీర్,ఎమ్మార్వో సీతారాం, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సభ్యులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరం :ట్రైనీ కలెక్టర్




**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మనం పండించే పంటల్లో రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం విపరీతంగా పెరిగి తినే ఆహారం విషతుల్యం అవుతోందని ఈ సమస్యలకు పరిష్కారం ప్రకృతి వ్యవసాయమని ట్రైనీ కలెక్టర్ చిత్త పులి నరేంద్ర పాడేల్ అన్నారు. మంగళవారం పెద్దపంజాణి మండల పరిషత్ సమావేశ మందిరంలో సంఘమిత్రలు, వివో లీడర్లు, విఎ, విఎస్, విహెచ్ లతో రైతు సాధికార సంస్థ తరపున ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రాంతాల అభివృద్ధి ఎంత ముఖ్యమో, రైతుల ఆరోగ్యం మరియు భూమి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు.నేడుపండించే పంటల్లో రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల తినే ఆహారం విషతుల్యం అవుతోందన్నారు. పెట్టుబడి ఖర్చు పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారని భూములు నిస్సారమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలన్నింటికీ ప్రకృతి వ్యవసాయం తోనే పరిష్కారమన్నారు. పెట్టుబడి లేని తక్కువ పెట్టుబడితో చేసే ఈ ప్రకృతి వ్యవసాయ విధానం రైతుకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు . ఎంపీపీ రెడ్డప్ప మాట్లాడుతూ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంలో బయట షాపుల నుండి ఎరువులు కొనాల్సిన అవసరం లేదని, ఇండ్లలోని ఆవు పేడ, మూత్రం, బెల్లం, శనగపిండితో తయారు చేసే జీవామృతం, ఘన జీవామృతం వంటివి వాడితే సరిపోతుందన్నారు. ఎంపీడీఓ బాలాజీ మాట్లాడుతూ రసాయనాలు లేని పంటలు పండించడం ద్వారా సమాజానికి విషం లేని ఆహారాన్ని అందించగలుగుతామని,ప్రకృతి పద్ధతిలో పండిన పంటలకు మార్కెట్లో కూడా మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎంపీడీవో కోరారు. సొంత అవసరాల కోసం రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించి ఫలితాలను గమనించి విషం లేని ఆహారం – ఆరోగ్యవంతమైన సమాజమే ధ్యేయంగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వినూత, ఏపీఎం నీరజ, సిసిలు, ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ చే కెవి.చౌదరికి విశిష్ట అవార్డు,సత్కారం

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు కేవీ.చౌదరికి వివిధ రంగాల్లో సేవలు అందించడంతో ఆయనకు విశిష్ట అవార్డును గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సోమవారం గోవా రాజ్ భవన్లో సత్కరించారు.ప్రజాడైరీ మాస పత్రిక 25 వసంతాలు పూర్తి అయిన సంధర్భముగా పలు రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులు ప్రధానం చేశారు ఇందులో కె.వి చౌదరికి విశిష్ట అవార్డు ద్వారా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కె.వి.చౌదరి మాట్లాడుతూ..గోవా గవర్నర్ వద్ద ఈ అవార్డు అందుకోవడం తనకు చాలా ఆనందం కలిగించిందన్నారు. పూసపాటి అశోక్ గజపతిరాజు ఉచిత పేద విద్యార్థులకు విద్యతోపాటు వివిధ మెడికల్ కళాశాలలు, యూనివర్సిటీల ఏర్పాటుకు వారి భూములు ఉచితంగా ఇవ్వడం కాకుండా, దానధర్మాలు చేశారు.అలాగే సింహాచలం ఆలయ అభివృద్ధికి ఎనలేని లేని కృషి చేశారన్నారు.అశోక్ గజపతిరాజు కేంద్ర మంత్రిగా,రాష్ట్రమంత్రిగా పనిచేసిన సమయంలో చాలామంది పేదలకు ఉచిత విద్యను అందించేలా కృషి చేశారన్నారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపారస్తుల కోసం చేసిన అనేక సేవ కార్యక్రమాలు చేయడంతో ప్రజా డైరీ మాసపత్రిక విశిష్టగా అవార్డు ఎంపిక చేయడం కాకుండా గోవా గవర్నర్ దగ్గర తీసుకోవడం తో తనపై మరింత బాధ్యత పెరిగింది అన్నారు. వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం గా పనిచేస్తానని కె వి చౌదరి వెల్లడించారు.తర్వాత ప్రజా డైరీ మాసపత్రిక కేలండర్ను గోవా గవర్నర్ తో పాటు కెవి.చౌదరి ఆవిష్కరించడం జరిగింది.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిషనర్‌కు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ కమీషనర్ విజయ సునీతని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు రంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి మార్కెట్‌కు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.

## పుట్టావాండ్లపల్లిలో సీఎండీ పర్యటన..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమంలో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం అన్నమయ్య జిల్లా పీలేరు మండలం పుట్టావాండ్లపల్లి గ్రామంలో పీలేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.అమీర్ భాషా, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామూర్తిలతో కలిసి పర్యటించారు. ఆ గ్రామంలో 14 సమస్యలు సిఎండి దృష్టికి వచ్చాయి. వాటిలో వాలిపోయిన విద్యుత్ స్తంభం, ట్రాన్స్ఫార్మర్ను మరో ప్రాంతానికి మార్చడం,కిందకు వేలాడుతున్న విద్యుత్తు లైను,ఆలయానికి విద్యుత్ సర్వీసు మంజూరు, పగటిపూట వీధిలైట్లు వెలగడం,విద్యుత్ బిల్లు జనరేట్ కాకపోవడం తదితర సమస్యలు ఉన్నాయి. వాటిలో 8 సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించారు. కొత్తగా విద్యుత్ స్తంభాలను, లైన్లను ఏర్పాటు చేయడం వంటి సమస్యల పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు




**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న ప్రజాహిత, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై,మోట్లచేను జీపీ ఎం.కె నూరు,ఇందిరానగర్ గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ కుటుంబానికి ఆహ్వానించారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి విధానాలు ప్రజల్లో విశేష స్పందన రావడంతో వైసీపీని వీడి తెలుగుదేశం చేరుతున్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు కోరారు.సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్న తీరు చూసి టీడీపీలో చేరామని వారు అన్నారు. అలాగే వైసీపీలో కొన్నేళ్లుగా పనిచేస్తున్నా ఎలాంటి గుర్తింపు లేకపోగా తమ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి జరగలేదు అన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్. మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీఐఐసీ డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ సాంబశివం, యువ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతూ ప్రకృతి వ్యవసాయం వైపు మారాలి



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ప్రకృతీ, వ్యవసాయం అనుబంధ శాఖలతో శాంతిపురం మండలంలో ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్ గ్రామాలలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ కన్వెర్జెన్సీ కార్యక్రమం వెలుగు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ప్రకృతి వ్యవసాయంపై స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కుప్పం నియోజకవర్గ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ అమృతవల్లి మాట్లాడుతూ విష రసాయనాల వల్ల ఎన్నో వ్యాధులు ప్రబలతూ ఉన్నాయని పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు మానవులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే శరణ్యం అని చెప్పారు ఈ సంవత్సరం 2025 2026 ఖరీఫ్ వార్షిక ప్రణాళిక సమర్థవంతంగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ శాఖ సిబ్బందిని ఆదేశించారు క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం నమూనాలు ఏ గ్రేడ్ ఏటీఎం, సూర్య మండలం పిఎండిఎస్ ,ఆర్డీఎస్ 5 లేయర్ మోడల్ విత్తన శుద్ధి, విత్తన గుళికల తయారీపై అవగాహన కల్పించారు. శాంతిపురం ఏ పి ఎమ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రణాళిక పై అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. అనంతరం కుప్పం నియోజకవర్గం ప్రకృతి వ్యవసాయం నోడల్ ఆఫీసర్ బాజీ బాబు మాట్లాడుతూ ప్రతి రైతు బయో రిసోర్సెస్ సెంటర్ల ద్వారా కషాయాలు తీసుకొని వాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో, హెల్త్ డిపార్ట్మెంట్ సీసీలు మురుగేష్ గోపి జ్యోతి భాగ్యలక్ష్మి రాజేశ్వరి రైతులు వీఏఏలు, వీఓ లీడర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎస్.షఫీ ఎమ్ టీ, జయప్ప, చెంగాలరాయలు, ఐసీఆర్ పీలు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజసామాగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేశారు. ఈ సమయంలో స్వామి వారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు. శుద్ధి పూర్తి అయిన తర్వాత నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర వాటితో తయారుచేసిన పరిమళ లేపనంతో ఆలయగోడలకు సంప్రోక్షణ చేశారు. ఆలయం వెలుపల టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ లక్కీ డిప్ ద్వారా టికెట్లు పొందిన 1.89లక్షల మంది భక్తులకు మాత్రమే వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి రోజుల్లో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. టికెట్లు ఉన్న భక్తులు వారికి కేటాయించిన సమయానికే రావాలని, క్యూలైన్లలో ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రెండు గంటల్లోనే దర్శనం పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. జనవరి 2 నుంచి 8 వరకు సామాన్య భక్తులకు సర్వదర్శనానికి అనుమతి ఉంటుందని, 4వ రోజు నుంచి 10వ రోజు వరకు రోజుకు 15 వేల ఎస్ఎస్‌డీ టోకెన్లు, 1,500 శ్రీవాణి టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. చివరి మూడు రోజులు తిరుపతి స్థానికుల కోసం రోజుకు 5వేల ప్రత్యేకటోకెన్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వైకుంఠ ద్వారం ద్వారా దర్శనానికి అధిక రద్దీ ఉండే అవకాశం ఉన్నందున చంటిపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు జనవరి 8 తర్వాతే తిరుమల యాత్రకు రావాలని టీటీడీ సూచించింది. భక్తుల భద్రత కోసం 3,500మంది పోలీసులు, విజిలెన్స్ సిబ్బందితో పాటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని, క్యూలైన్లలోని భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు నిరంతరాయంగా అందించేలా ఏర్పాట్లు చేసినట్లు ఈఓ తెలిపారు.




# భారతీయ వైజ్ఞానిక వైభవానికి ఈ సమ్మేళనం నిదర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వేదికగా జరిగే ఈ సమ్మేళనం భారతీయ వైజ్ఞానిక వైభవానికి నిదర్శనమని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం భారతీయ వైజ్ఞానిక సమ్మేలానికి సంబంధించిన కర్టెన్ రైజర్ రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ విజ్ఞావనైభవాన్ని ఆవిష్కరించే ఈ విజ్ఞానసమ్మేళనం స్వామి వారి పాదాల చెంత నిర్వహించడం శుభ పరిణామం తెలిపారు. ఆచార్య డా.నారాయణ రావు మాట్లాడుతూ భారతీయ ప్రాచీన విజ్ఞానాన్ని, ఆధునిక విజ్ఞానాన్ని సమన్వయం చేసే దిశలో ఈ సమ్మేళనం జరగనుంన్నారు. డా.హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీనకాలంలో భారదేశంలో గణితం, వ్యవసాయం, పశుపాలన, వాస్తు, శిల్పకళ, హస్తకళలు వంటి అంశాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఆవిష్కరించేందుకు ఈ సమ్మేళనం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మహర్షులు మనకు అందించన విజ్ఞానం చాలా గొప్పదని, ప్రాచీన ఆధునిక విజ్ఞానాలను సమన్వయపరిచే దిశలో క్రొత్త కోర్సులను కూడా రూపొందిస్తున్నామన్నారు. అందుకు భూమికగా ఈ సమ్మేళనం జరగడం విశేషం అన్నారు. ఆచార్య గణపతి భట్ మాట్లాడుతూ ప్రాచీన తాళపత్రాలలోని విజ్ఞానాన్ని వెలికి తీసి కొత్త ఆవిష్కరణలు చేసేందుకు ఈ సమ్మేళనం ఉపయోగపడుతుందన్నారు. కొంపెల్ల సుబ్బరాయ శాస్త్రిస్వాగతోపన్యాసం చేయగా ఆచార్య సుబ్రహ్మణ్యం సభాసమన్వయం చేశారు. వివిధ విశ్వవిద్యాలయాలలో అధ్యాపకులు, విద్యార్థులు, పురప్రజలు ఈ నాలుగు రోజుల సమ్మేళనానికి విచ్చేసి భారతీయ జ్ఞానపరంపరను తెలుసుకుని విజ్ఞానంతో పాటు, భారతీయ సంస్కృతిని సంరక్షిస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరూ వికసిత భారత్-2047 యజ్ఞంలో భాగస్వాములు కావాలని సూచించారు.

# పక్షుల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన టూరిజం రీజనల్ డైరెక్టర్

**తడ, మేజర్‌న్యూస్:** నేలపట్టు పక్షుల కేంద్రంలో జనవరి నెలలో 10, 11 తేదీలలో జరుగనున్న పక్షుల పండుగ ఏర్పాట్లను మంగళవారం టూరిజం రీజనల్ డైరెక్టర్ ఆర్.రమణ ప్రసాద్ పరిశీలించారు, అనంతరం మండల శాఖ అధికారులతో, బీవీ పాలెం బోటు షికారు తదితర ప్రాంతాలలో జరిగే పక్షుల పండగలను సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన అధికారులతో మాట్లాడుతూ పక్షులు పండుగ సమయంలో పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు తెలిపారు, పర్యాటకులకు త్రాగునీరు,భోజన సదుపాయాలు, విహంగాలను వీక్షించేందుకు అన్ని వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని వసతులు కల్పించండి, మహిళలకు మరుగుదొడ్ల సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేయాలని అధికారులకు సలహాలు సూచనలు అందించారు, పిల్లలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించండి, పక్షులను వీక్షించేందుకు పర్యటకులకు బైనస్కోప్ లాంటివి ఏర్పాటు చేసి పర్యటకులకు పక్షుల గురించి క్లుప్తంగా తెలియజేసే విధంగా గైడ్లను ఏర్పాటు చేయండని తెలిపారు. బోటు షికారులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, డీఎఫ్ఓ హారిక, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు,తాసిల్దారులు ఎన్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ ఎస్ఐ కే.కొండప్పనాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు





# సీఎం పర్యటనలో ఏఎస్ఎల్ నిర్వహణపై ఎస్పీ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృత విద్యాపీఠం యూనివర్సిటీకి రానున్న నేపథ్యంలో, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., తిరుపతి విమానాశ్రయం నందు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ యస్.వెంకటేశ్వర్లు, ఐఏఎస్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పోలీస్ అధికారులు, సాంస్కృత విద్యాపీఠం యూనివర్సిటీ అధికారులు పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రత, బందోబస్తు సమన్వయ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేస్తూ అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారుఅలాగే ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించనున్న ప్రాంతాన్ని వారు ప్రయాణించనున్న మార్గాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, పర్యటన సమయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ట్రాఫిక్ నియంత్రణ సజావుగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహర్ ఆచారి (శాంతిభద్రతలు), డీఎస్పీలు వెంకట్ నారాయణ (ఎస్‌బీ), భక్తవత్సలం (తిరుపతి), రామకృష్ణ ఆచారి (ట్రాఫిక్), యూనివర్సిటీ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవ వధువరులకు శ్రీవారి అక్షింతలు

**ప్రతి ఏడాది శుభలేఖ పంపిన లక్షకు పైగా వధువరులకు శ్రీవారి దీవెనలు... భక్తుల నుండి విశేష స్పందన**

**తిరుమల, మేజర్‌న్యూస్:** నూతనంగా వివాహం చేసుకునే పెళ్లి కుమార్తె, పెళ్లికుమారుడికి శ్రీవారి దీవెనలతో అక్షింతలు, కుంకుమ, కంకణం, శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీపద్మావతీ అమ్మవారి ఫోటోలతో కూడిన ఆశీర్వచనం పత్రిక, 'కల్యాణ సంస్కృతి' పుస్తకం టీటీడీ అందిస్తోంది. ప్రతి ఏడాది శుభలేఖ పంపిన లక్షకు పైగా వధువరులకు శ్రీవారి దీవెనలతో కల్యాణం జరుగుతోంది. నూతన వధువరులు కోటి ఆశలతో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. ఇంతటి విశిష్టమైన వివాహానికి కలియుగ వైకుంఠం శ్రీవేంకటేశ్వరుని ఆశీస్సులు అందితే అంతకన్నా కావాల్సిందేముంది. ఈ మహత్తర అవకాశాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు కల్పిస్తోంది. ఇందుకు చేయాల్సింది పూర్తి చిరునామాతో వివాహ శుభలేఖను పంపాలి. నవసమాజంలో గృహస్థ ధర్మం కీలకమైనది. వధువరుల కల్యాణంలో మొదటి ఘట్టంగా కంకణ ధారణ చేస్తారు. ఉపద్రవాల నుండి రక్షించే రక్షాబంధనమైన కంకణాలను వరుడి కుడిచేతికి, వధువు ఎడమ చేతికి ధరింపచేస్తారు. ఇందుకోసం శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో సకల శుభాలు కోరుతూ కుంకుమ, కంకణధారణకు



కంకణం పంపుతారు. వివాహంలో భాగంగా చివరిగా తలంబ్రాలు పోసే ఆచారం ఉంది. నవ దంపతులకు సకల మంగళాలు కలగాలని, సత్కర్మలుపెంపొందాలని, దాంపత్యం ఫలప్రదం కావాలని, భార్యాభర్తలు పరస్పరం ప్రీతిపాత్రులు కావాలని, సిరిసంపదలు కలగాలని టిటిడి కోరుతూ శ్రీవారి ఆశీస్సులతో తలంబ్రాలు పంపుతోంది.నూతన వధువరులకు వివాహ వ్యవస్థ గురించి తెలిపేందుకు "కల్యాణ సంస్కృతి" పేరిట ఓ పుస్తకాన్ని, శ్రీవేంకటేశ్వరుడు, శ్రీ పద్మావతీల ఫోటోలతో కూడీన వేదఆశీర్వచన పత్రికను టిటిడి కార్య నిర్వహణాధికారి పేరిట పంపుతారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనంలోని శుద్ధప్రతివిభాగం (తపాలా విభాగం) సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ ప్రతి సంవత్సరం లక్షకుపైగా నూతన జంటలకు శ్రీవారి అశీస్సులు అందిస్తున్నారు.

**శ్రీవారి ఆశీస్సులు ఎలా పొందాలి...** శ్రీవారి ఆశీస్సులు పొందగోరు నూతన వధూవరులు తమ పూర్తి చిరునామాతో "కార్యనిర్వహణాధికారి, టిటిడి పరిపాలన భవనం, కె.టి.రోడ్డు, తిరుపతి - 517501" పేరిట వివాహ పత్రికను పంపాలి. మరిన్ని వివరాలకు కాల్ సెంటర్ నెం.155257 సంప్రదించగలరు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116





## నిరాశ్రయులకు నూతన వస్త్రాల పంపిణీ చేసిన సపోర్ట్ స్వచ్ఛంద సంస్థ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరంలో పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సపోర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు నూతన వస్త్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సపోర్ట్ సంస్థ అధ్యక్షులు జోసఫ్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ, శీతాకాలంలో చలి నుండి రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో నిరాశ్రయులకు నాణ్యమైన దుస్తులను అందించామని తెలిపారు. సమాజంలో నిరాదరణకు గురైన నిరాశ్రయులు చలితో ఇబ్బంది పడకుండా వారికి వసతి, ఆహారం, ఆరోగ్య పరిరక్షణ కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మెప్మా నగరపాలక సంస్థ సహకారంతో చిత్తూరులో పేదరిక నిర్మూలనకు, నిరాశ్రయుల సంక్షేమానికి తమ వంతు కృషి కొనసాగిస్తామని జోసఫ్ రాజు స్పష్టం చేశారు.

## స్వీపర్ కుమార్తెకు వాకర్స్ ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికురాలు కుమార్తె చదువుకు వాకర్స్ టీమ్ ఆర్థిక సాయం అందించింది. పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న కోటేశ్వరి కుమార్తె చదువులో రాణిస్తూ ఉత్మంగా చదువుతోంది. అయితే ఇటీవల కోటేశ్వరి భర్త అకాల మరణంతో ఆ కుటుంబం



తీవ్ర ఇబ్బందుల్లో పడి పోయింది. ఇదే సమయంలో చదువుకుంటున్న కుమార్తెకు ఫీజులు చెల్లించడం కూడ భారబమైనట్లు తెలిపారు. విషయం తెల్సుకున్న సనత్ నగర్ వాకర్స్ టీమ్ సభ్యులు చదువుకుంటున్న కుమార్తెకు ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. కోటేశ్వరి కుమార్తె కళాశాల ఫీజుకు అవసరమైన రూ.8 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దీనిపై పారిశుద్ధ్య కార్మికురాలు కోటేశ్వరమ్మ వాకర్స్ టీమ్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సెయింట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ షేర్లీ మాట్లాడుతూ.... అందరూ ప్రేమను పంచుతో పేదవారికి సాయం చేయాలని మంచిగా జీవించాలని తన సందేశాలను తెలిపింది అన్ని తరగతుల పిల్లలు తమ నృత్యాలతో అందర్నీ ఆనందాన్ని కలిగించారు. పిల్లలు శాంతాక్లాస్ వేషధారణతో పిల్లలకు, వచ్చిన తల్లిదండ్రులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ షేర్లీ, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో బాలాజీకి ఘనంగా వీడ్కోలు

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ గారికి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. 2020 సంవత్సరంలో ఈవోపీఆర్డిగా విధులు నిర్వహించిన రాజేంద్ర బాలాజీ ప్రమోషన్ పొంది ఎంపీడీవో స్థాయికి ఎదిగి,పలమనేర్ ఎంపీడీవోగా బదిలీ కావడంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని,గ్రామీణాభివృద్ధి, పరిపాలనా వ్యవస్థలో బాలాజీ చూపిన సమర్థత, నిబద్ధత ప్రతి ఉద్యోగికి ఆదర్శమని పలువురు పేర్కొన్నారు. ఉద్యోగ జీవితం సేవాభావంతో సాగితే ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ వీడ్కోలు సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున రెడ్డి, ఏవో ఆనందబాబు, ఎంఈఓలు మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, సీఆర్పీలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం ఘనంగా నిర్వహించనున్నాం

**– ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకులి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్‌లిముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భద్రతా పరంగా అన్ని ఏర్పాట్లు**

**– జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో , మేజర్ న్యూస్:** ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు తిరుపతి లోని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక జాతీయ సంస్కృతి విశ్వ విద్యాలయంలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం ఏర్పాట్లు ను ఆర్ ఎస్ ఎస్ జాతీయ కార్యదర్శి సుబ్బరాజు శాస్త్రి, ఎస్పీ సుబ్బరాయుడు, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, ఎ పి హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, అడిషనల్ ఎస్పీలు, ఆర్ డి ఓ రామ్మోహన్, విద్యాశాఖ అధికారి కే వి ఎన్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సమ్మేళనానికి దేశవ్యాప్తంగా ఉన్న అకాడమిషియన్లు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పాలసీ మేకర్లు హాజరుకానున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో విజ్ఞాన ప్రదర్శన (ఎక్స్‌పో), వివిధ స్టాళ్లు, వర్క్‌షాప్‌లు, చర్చా సమావేశాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక విజిట్ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమ్మేళనం డిసెంబర్ 26వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. ప్రారంభోత్సవంలో భాగంగా వారు ముందుగా విజ్ఞాన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఎక్స్‌పోను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఓపెన్ సెషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సెషన్‌లో శాస్త్రవేత్తలు, అకాడమిషియన్లు, పాలసీ మేకర్లు పాల్గొని తమ అభిప్రాయాలు పంచుకుంటారని తెలిపారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తోందని, అవసరమైన అన్ని సదుపాయాలను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు ఉన్న జెడ్ ప్లస్ భద్రతా ప్రోటోకాల్స్ మేరకు భద్రతా ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జాతీయ సంస్కృతి యూనివర్సిటీలో ఈ నెల 26 నుంచి 29 వ తేదీ వరకు నిర్వహించనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం సందర్భంగా 26 వ తేదీన జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఆర్ఎస్ఎస్ చీఫ్ తో కలిసి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంతో పాటు డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ ప్రారంభోత్సవం కూడా నిర్వహించనున్నారు అని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భద్రతా పరంగా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

## స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండో పట్టణంలో ఉన్న వివిఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం స్ఫూర్తి సేవాసమితి సేవా కార్యక్రమాల్లో




భాగంగా వీరారెడ్డిపల్లి, సాయిరాం చారిటబుల్ ట్రస్ట్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం, శివాలయం ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు సుమారు 200 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు డి దామోదర్ రాజు మాట్లాడుతూ స్ఫూర్తి సేవా సమితిని 2014లో స్థాపించడం జరిగిందని, అప్పటినుండి 14 సంవత్సరాలుగా నిర్విరామంగా పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేయూత అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్ బాలకృష్ణంరాజు, వి పురుషోత్తం రాజు, ఎం లక్ష్మణ్ నారాయణరాజు, ఎం నరసరాజు కె సుధాకరరాజు, కె మోహన్ రాజు, డి సుబ్రహ్మణ్యం రాజు, పాణి రాజు, సుబ్బరాయులు రాజు, నారాయణ రాజు, వినయ్ రాజు, సురేంద్ర రాజు, నారాయణ రాజు, హరే రామరాజు, రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీల ఇండ్ల స్థలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని జక్కిదన గ్రామంలో గిరిజన కుటుంబాలకు సంబంధించిన ఇళ్ల స్థలాలను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. గిరిజన కుటుంబాలకు చెందిన ఇళ్ల స్థలాలను ఆక్రమించుకున్న స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండలంలో జక్కిదన గ్రామానికి చెందిన గిరిజనులకు 1989లో ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ స్థలాలను అగ్రవర్ణానికి చెందిన రైతు ఆక్రమించుకోవడం చేస్తున్న ప్రయత్నాలను భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని వారు అన్నారు. కార్యక్రమంలో దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి చంద్ర, జీడి నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు రఘు లు పాల్గొన్నారు.





## మంత్రులకు వీడ్కోలు పలికిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం

**తిరుపతి, మేజర్ న్యూస్ :** రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుమల తిరుపతికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి అనిత, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లకు రేణిగుంట విమానాశ్రయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మంత్రులను డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం శాలువాలతో సత్కరించారు.

## ఈ ఆటోలు ప్రారంభం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ సూచనల మేరకు చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు నిధులతో ఈ ఆటోలను మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి ప్రారంభించారు. వెదురుకుప్పం మండలంనకు నూతనంగా నాలుగు ఆటోలు మంజూరు కావడంతో మంగళవారం పాత గుంటలో టిడిపి అధ్యక్షుడు మోహన మురళి ప్రారంభించారు.



కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్ లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చెంగల్రాయిరెడ్డి, వరప్రసాద్, సర్పంచ్ భువనేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు కోదండ రెడ్డి, ధనలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## స్వర్ణముఖి నది బ్రిడ్జిపై బస్సు ప్రమాదం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నుండి తిరుపతి వెళుతున్న అయ్యప్ప స్వాములు ప్రైవేట్ బస్సు బ్రేక్ ఫెయిల్ అవ్వడంతో శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నది బ్రిడ్జిని గుద్దుకొని బస్సు ఆగిపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా బస్సుని నిలిపివేయడంతో ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు కలగలేదు.

## ఎస్ టి యు ఉపాధ్యాయ నూతన కార్యవర్గం



**పలమనేరు మేజర్ న్యూస్ :**గంగవరం మండల ఎం ఆర్ సి నందు గంగవరం ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గం మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ1 వేణుగోపాల రెడ్డిని, ఎంఈఓ2 శ్రీనివాసులుని కలవడం జరిగింది. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడంజరిగింది. 2025 నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ ను తెరవడం గురించి, అలాగే ఏకోపాధ్యాయ పాఠశాలలోని సమస్యలను తెలియజేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారులు అధికారులు 1 మరియు 2 సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మండల ఎస్టీయూ అధ్యక్షులు జి.ఎస్ రామమూర్తి, ప్రధాన కార్యదర్శి కే.సుదర్శన చారి, ఆర్థికకార్యదర్శిఏసురత్నం ,గౌరవాధ్యక్షులు విజయ్ కుమార్ ,రాష్ట్ర కౌన్సిలర్ బాలకృష్ణ, జిల్లా కౌన్సిలర్లు కుబేర నాయుడు, రాజాచారి, ప్రధానోపాధ్యాయులు ఎస్ టి యు సీనియర్ నాయకులు నాగరాజు,వెంకటరామయ్య ,దాము ,రమేష్ నాయక్, అరుణేశ్వరయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 19కాసం ఫ్యాషన్ షో రూమ్ ను ప్రారంభించిన- ఎమ్మెల్యే

**పలమనేరు మేజర్ న్యూస్ :**పలమనేరు పట్టణం మదనపల్లె రోడ్డులో మొట్టమొదటిసారిగా



నూతనంగా కాసం ఫ్యాషన్ షో రూమ్ ను మంగళవారం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం సినిమా యాంకర్ అనసూయ కాసం ఫ్యాషన్ షో రూమ్ ను సందర్శించారు. ఆమెను చూడడానికి పట్టణంలోని ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు చాలామంది కాసం ఫ్యాషన్ షో రూమ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. షో రూమ్ లో అతి తక్కువ ధరకు అన్ని రకాల దుస్తులు లభించడం జరుగుతుంది. అదేవిధంగా కాసం ఫ్యాషన్ షో రూమ్ వద్ద ఆమె అభిమానులు సందడి చేయడం జరిగింది. కేరళ డ్రమ్స్ వాయిద్యాలతో అందరిని ఆకట్టుకోవడం జరిగిందన్నారు. గత వారం రోజులుగా పలమనేరు పట్టణంలో అత్యంత విశాలమైన షోరూం ఇది ఒక్కటే కానీ వాళ్ల ఫ్రాన్సిస్ షోరూమ్ లు ఇంకనూ పట్టణాల్లో కూడా ఉన్నాయి.ఈ షో రూమ్ నందు మహిళలకు, పురుషులకు, చిన్నపిల్లలకు బట్టలు సరసమైన ధరలకు లభించును.



## 21 జిల్లా కలెక్టరేట్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**– ప్రేమ, కరుణ త్యాగానికి ప్రతీక ఆయన మనందరి చేతులను పట్టుకొని నడిపిస్తారులిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**– క్రైస్తవ సోదరీ సోదరీమణులు అందరూ కూడా వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రేమకు, కరుణ, త్యాగానికి ప్రతీక ఆయన మన అందరి చేతులను పట్టుకొని నడిపిస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ హై టీ వేడుకలు నిర్వహించగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరవగా, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, చర్చి పాస్టర్లు, పలువురు క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన అడ్వాన్స్ గా అందరికీ, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత సంవత్సరం ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం ప్రీ క్రిస్మస్



వేడుకలను ఘనంగా జరపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి కూడా జిల్లాలో ఉండే పాస్టర్ లందరికీ గౌరవ వేతనం కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. మైనారిటీ అసోసియేషన్ వారు చెప్పిన సమస్యలన్నీ పరిష్కరించే దశ కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు, మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. బరియల్ గ్రౌండ్స్ ఉపాధి హామీ పథకం కింద ఒక డ్రైవ్ గా గుర్తించి వాటిని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. చాలా హరిజన గ్రామాలలో సరైన రోడ్లు సదుపాయం, నీటి సదుపాయం లేదని, 175 ఆదర్శ గ్రామాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అభివృద్ధిచేసే దిశగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఎలాంటి తారతమ్యం లేకుండా కలిసి మెలిసి అందరు ఉండాలని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలో చదివే విద్యార్థులు అందరికీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అందరూ క్యాండిల్ లైట్ వెలిగించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి,, జిల్లా మైనారిటీ అధికారి చిన్నారెడ్డి, క్రైస్తవ సోదరులు సాల్మన్ రాజు, జాన్సన్, సోలమన్ రాజు,, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లో కొనసాగుతున్న అనుమతులు లేని అదనపు అంతస్థు తొలగింపు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. నగరపరిధిలోని ఎన్.జీ.వో. కాలనీలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్థు నిర్మాణాలని మంగళవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది తొలగించారు. నగరంలోని ఎన్.జీ.వో. కాలనీ వుడ్ సైడ్ హోటల్



వేణుక వీధిలో గల అనుమతులు లేకుండా అదనపు అంతస్థులు రెండు నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పరశీలించామని డిసిపి ఖాన్ తెలిపారు. అక్కడ జరుగుతున్న అదనపు నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేక పోవడంతో నిర్మాణాలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు మూర్తి, టిపిఓ వంశీ, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

– మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యేచే బట్టల పంపిణి

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరులో సెమీ క్రిస్మస్ వేడుకలు



మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ పండుగ ప్రాసస్యాన్ని పాస్టర్ జైపాల్ వివరించగా చిన్నారులు పాటలు పాడి అలరించారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మానవసేవే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని అందరూ పాటించాలని, చివరగా మున్సిపల్ కార్మికులు సిబ్బందికి ఎమ్మెల్యే పండుగ సందర్భంగా బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి, టిడిపి నాయకులు బ్రహ్మయ్య, కుట్టి, గిరిబాబు, నాగరాజ్,ఖాజాపీర్,మదన్, బిఆర్సి కుమార్, రూపేష్, సుధాకర్, శ్రీనివాసులు, చిన్నీ, నదీమ్, భాస్కర్ యాదవ్, మురళి, విజయ్, జగ్గా, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి దొడ్డాపురం వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 32వ వార్డు కార్పొరేటర్ శైలజ, అధికారులతో దొడ్డాపురం వీధిలోని ప్రభుత్వ పాఠశాలను కమిషనర్ పరిశీలించారు. మరుగుదొడ్లు మరమ్మత్తులు చేయించాలని, స్టేజి ఏర్పాటు చేయాలని, ప్రహరీగోడపై నెట్ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ మరమ్మతులు చేసేందుకు, అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్కూల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, ముందర ప్రాంతంలో చెత్త వేయకుండా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. పిల్లలు ఆదుకునేందుకు ఉన్నారు ఖాళీ స్థలం శుభ్రం చేసి అందుబాటులో కి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రాజు, ఎం.ఈ.ఓ. బాలాజీ, ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్ప రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విమానాశ్రయ భూముల్లో సర్వేను అడ్డుకున్న రైతులు

శాంతిపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఎయిర్పోర్ట్ ప్రతిపాదిత భూముల్లో అధికారుల సర్వేను మంగళవారం రైతులు అడ్డుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి రెండవ విడత భూసేకరణలో భాగంగా ప్రతిపాదిత భూముల్లో సర్వే నిర్వహించేందుకు అధికారులు పూనుకున్నారు. ఇదివరకే భూ సేకరణను వ్యతిరేకిస్తూ రైతులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాజాగా మంగళవారం ప్రతిపాదిత భూముల్లో ప్రతిపాదిత భూముల్లో నిర్మాణాలు, వ్యవసాయ బోర్లు, వృక్షాల లెక్కింపునకు అధికారులు సర్వేను నిర్వహించడానికి దండి కుప్పం వద్దకు చేరుకోగా, విషయం తెలుసుకున్న రైతులు తమ పొలాలలో సర్వే నిర్వహించవద్దని తాము కోర్టును ఆశ్రయించామని తీర్పు వెలువడే వరకు తమ భూముల్లోకి అడుగు పెట్టవద్దని భీష్మించు కూర్చున్నారు. తహసిల్దార్ ప్రకాష్ ఉప తాసిల్దార్ శివకుమార్ రాళ్ళబుదగురు ఎస్ఐ నరేష్ లు రైతులను సర్వే నిర్వహించడానికి సహకరించాలని బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ రైతులు ససేమిరా అనడంతో ఫోను ద్వారా ఉన్నతాధికారులతో చర్చించి ప్రస్తుతానికి సర్వే చేపట్టడం లేదని రైతులకు తెలిపి అధికారులు, పోలీసులు వెనుతిరిగారు.

# భవిష్యత్ నిర్మాణంలో నర్సులు పాత్ర అత్యంత కీలకం



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్. గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్ నిర్మాణంలో నర్సులు పాత్ర అత్యంత కీలకమని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు ఓ ఎస్ డి రామోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి గౌతమి, ఐఏఎస్ సూచనలు మేరకు మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీ వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికల విభాగంలో ఒక రోజు నర్సులు శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, సత్యసాయి జిల్లాల పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు కళాశాలల్లో పనిచేస్తున్న నర్సులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఓఎస్ డి రామోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఆరు శిక్షణ తరగతులు పూర్తయ్యాయని, ఇది ఏడవ శిక్షణ కార్యక్రమమని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా నర్సులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యం బాగుంటేనే వారు చదువులో రాణించి మంచి భవిష్యత్‌ను నిర్మించుకోగలరని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రెడ్డి రూపేష్ గౌడ్ మాట్లాడుతూ, నర్సులు చిత్తశుద్ధితో సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తుందని, అందుకే ప్రతి నర్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. లలిత మాట్లాడుతూ, సేవాభావంతో పని చేసినప్పుడే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. గిరిజన విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో గురుకుల నర్సులు పాత్ర అమూల్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయభాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రజని, ఉపాధ్యాయులు, నర్సులు తదితరులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీకాళహస్తి విద్యాజ్యోతి విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ శ్రీకాళహస్తి పట్టణం శ్రీ విద్యా జ్యోతి ఈఎం మీడియం పాఠశాల పిల్లలు దక్షిణ భారత్ ప్రచార సభ వారు నిర్వహించిన హిందీ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఆ యొక్క పరీక్ష సర్టిఫికెట్లను విద్యాజ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా యొక్క పాఠశాలలో ఇట్లాంటి పరీక్షలకు ఎంతో ప్రోత్సహిస్తామని ఈ పాఠశాలలో జరిగే అటువంటి కాంపిటేటివ్ పరీక్షలు విద్యార్థిని విద్యార్థులకు పైస్థాయిలో ఎంతో ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని, ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడే పరీక్ష అని ఆయన తెలియపరిచారు అదేవిధంగా హిందీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రోత్సహించారు.

## రైతు సంఘం కరపత్రాలు ఆవిష్కరణ



తొట్టంబేడు, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తిలో జరుగుతున్న రైతు సంఘం తిరుపతి జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి మండలం వేడం గ్రామంలో రైతులు ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, రైతులు పాల్గొన్నారు.

## మంగళగిరి జనసేన పార్టీ సమావేశంలో దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్






శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ కార్యాలయం మంగళగిరిలో జరిగిన పదవి- బాధ్యత సమావేశంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో జనసేన పార్టీ భవిష్యత్తు కర్తవ్యాలు, రాజకీయ ఎత్తుగడలు, కూటమిలో లోని సమస్యలు చర్చించారని తెలిపారు. అక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులకు దేశ నిర్దేశం చేసారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీ మీ ప్రాంతాలలో జనసేన పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

డీఎస్పీ బి పార్థసారథి




శాంతిపురం మేజర్ న్యూస్ శాంతిపురం బస్టాండ్ కూడలిలో మంగళవారం కుప్పం డీఎస్పీ బి పార్థసారథి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బి పార్థసారధి, కుప్పం రూరల్ సీఐ జే మల్లేష్ యాదవ్ వాహనదారులకు రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు.డిఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియ జేశారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగం ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణాలకే ప్రమాదంగా మారుతుందని,ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ మధ్యన రోడ్డు ప్రమాదాలు అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం, అజాగ్రత్తగా వాహనాలను నడపడం వల్ల జరుగుతు న్నాయని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు నడపడానికి ఇవ్వరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ నరేష్,పోలీస్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

## మైనారిటీలు సమస్యలు పరిష్కరించాలి

వైసీపీ నేత షేక్ సిరాజ్ భాషా



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్, తిరుపతి జిల్లాలో మైనారిటీలు సమస్యలు పరిష్కరించాలని,వక్ఫ్ బోర్డు అధికారిని నియమించాలని తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి డీఆర్ఓకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా మాట్లాడుతూవక్ఫ్ బోర్డు అధికారిని నియమించాలని , జిల్లాలో మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై జిల్లా రెవెన్యూ అధికారి మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ జి. నరసింహులు గారికి వినతి పత్రాన్ని సమర్పించారు. మైనారిటీలు సమస్యలను శ్రద్ధగా విని, త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా పరిపాలన నుంచి లభించిన సానుకూల స్పందనకు షేక్ సిరాజ్ బాషా కృతజ్ఞతలు తెలుపుతూ, మైనారిటీ వర్గాలకు త్వరలోనే న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కరీముల్లా వల్లి, ఇలియాజ్ షేక్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రిని కలసిన టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్ ముని రామయ్య



తిరుపతి,మేజర్ న్యూస్ :రెండు రోజుల తిరుమల, తిరుపతి పర్యటన ముగించుకొని విజయవాడ వెళుతున్న హోం మంత్రి వంగలపూడి అనిత ను టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆర్ ముని రామయ్య మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోం మంత్రిని ముని రామయ్య శాలువతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఆర్ ముని రామయ్య కలిసి శాలువ తో సత్కరించి వీడ్కోలు పలికారు. త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యప్రసాద్ మునిరామయ్యకు హామీ ఇచ్చారు.

## ప్రణాళిక బద్ధంగా పట్టుదలతో చదవండి

ప్రత్యేక అధికారి తహసిల్దార్ శ్రావణ్ కుమార్



పెనుమూరు, మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి చదువు పట్ల ప్రణాళిక బద్ధంగా పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని ప్రత్యేక అధికారి పెనుమూరు తహసిల్దారు శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ఉత్తీర్ణతల కోసం ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షలకు 100 రోజులు ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా ఉన్న తాసిల్దారు శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నాడుతో ప్రతి ఒక్కరూ బంగారు భవిష్యత్తుకు ఈ పరీక్ష ముఖ్యఘట్టమని కావున ప్రతి విద్యార్థి పరీక్ష సమయాలను వృధా చేయకుండా మంచి ఫలితాలను సాధించేందుకు ఓ ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించి పాఠశాలలో 100% ఉత్తీర్ణ సాధించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి ప్రతిరోజు ప్రత్యేక తరగతులతో పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణతలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రఘుపతి, సురేంద్ర, తులసి ఇతరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడలకు వెదురుకుప్పం విద్యార్థులు

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీలకు వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య తెలిపారు. అక్టోబర్ 4, 5,6 తేదీలలో విశాఖపట్నం జిల్లా పాడిపేట హైస్కూల్లో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీల్లో వెదురుకుప్పం విద్యార్థులు మౌనిక (పదవ తరగతి), చంద్రిక (9వ తరగతి) ఉత్తమ ప్రతిభ కనబరిచి చిత్తూరు జిల్లాను ద్వితీయ స్థానంలో నిలిపారన్నారు. వీరిని రాష్ట్రం తరపున జనవరి 9 నుండి 12వ తేదీ హర్యానా రాష్ట్రంలోని జుజ్జర్లోజాతీయస్థాయి లో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక కావడానికి కృషి సెల్పిన ఫిజికల్ డైరెక్టర్ రమేష్ ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



# దేశ భవిష్యత్తుకు విజ్ఞాన సమ్మేళనం దిశా నిర్దేశం..

## భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో పాల్గొన్న డా. పసుపులేటి హరిప్రసాద్




**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతిలో ఏడవసారి ఘనంగా నిర్వహించబడుతున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పీ ఏ సీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం సమ్మేళనానికి ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. హరిప్రసాద్ మాట్లాడుతూ, ఒకప్పుడు జ్ఞానం, సంస్కృతి, విద్య, విజ్ఞాన శాస్త్రం, ఇంజనీరింగ్ వంటి అనేక రంగాలలో భారతదేశం ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచిన "విశ్వగురువు" అని గుర్తు చేశారు. తక్షశిల, నలంద వంటి ప్రాచీన విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి విద్యను అందించాయని, వేదాలు, సంస్కృత భాష భారతదేశపు అపార జ్ఞాన సంపదకు నిదర్శనాలని తెలిపారు. కాలక్రమంలో మన జ్ఞాన సంపదను మనమే నిర్లక్ష్యం చేసినప్పటికీ, ఇప్పుడు దానిని తిరిగి సానపెట్టి, ఆధునిక సైన్స్ టెక్నాలజీతో సమన్వయం చేస్తూ, 2047 నాటికి భారతదేశాన్ని మళ్లీ విశ్వగురువుగా, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దడమే దేశ లక్ష్యం అని డా. హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన విజన్‌తో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, అదే దిశలో రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్‌ను విద్య, విజ్ఞానం, సాంకేతికత రంగాలలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణమూర్తి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ డైరెక్టర్ నారాయణరావు, ప్రొఫెసర్ శరత్ కుమార్, సంస్కృత యూనివర్సిటీ గణపతి బట్ తదితరులు పాల్గొన్నారు.

### మండల స్థాయిలో ఓఎస్ఆర్ గ్రామ పంచాయతీ

# అప్‌గ్రేడింగ్‌పై శిక్షణ






**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండల కేంద్రంలో ఓఎస్ఆర్ గ్రామ పంచాయతీ అప్‌గ్రేడింగ్ టెక్నాలజీ పీఆర్‌పీలు ఆర్‌జీఎస్ఏ (రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్) సంవత్సరాంత యాక్షన్ ప్లాన్ అమలుపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ఆధునిక సాంకేతిక విధానాలు, డిజిటల్ సేవల విస్తరణ, పారదర్శక పాలన అంశాలపై పీఆర్‌పీలకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఆర్‌జీఎస్ఏ వార్షిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నిధుల సమర్థ వినియోగం, లక్ష్యాల సాధనపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేయడంలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో సమర్థంగా అమలయ్యేలా పీఆర్‌పీలు కీలక బాధ్యత వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పీఆర్‌పీలు, సంబంధిత సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## స్వామి రెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించిన విద్యుత్ అధికారులు



**పెనుమూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఏపీఎస్పిడిసిఎల్ నూతనంగా ప్రవేశపెట్టిన కరెంటోళ్ల జనాభాటా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెనుమూరు మండలం లో ప్రారంభించారు. మొదటగా మండలం లోని సామిరెడ్డి పల్లి పంచాయతి ప్రతి గ్రామం లోని విద్యుత్ సమస్యల మీద విద్యుత్ శాఖ అధికారులు గ్రామ పర్యటన చేశారు. అనంతరం పామిరెడ్డిపల్లి హరిజనవాడ గ్రామస్తులతో జీడీ నెల్లూరు ఏ డి ఈ శేషాద్రి రెడ్డి, పెనుమూరు ఏ ఈ తులసీ ప్రసాద్ మాట్లాడారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యుత్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీ పరిధిలోని విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ లైన్లు పరిశీలించి సమస్య లు గుర్తించారు, స్థానికం గా పరిష్కారం ఐయ్యే వాటిని పరిష్కారం చేస్తున్నామని, వీలు కాని వాటిని ఉన్నతధికారులకు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే వాటి కూడా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి కల్యాణోత్సవం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కోనేటి వద్ద వెలిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు మంగళవారం స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవం సాయంత్రం 07.00 గంటల నుండి 09.00 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి రామచంద్ర యాదవ్ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ,ఆలయ సిబ్బంది ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 10ముగిసిన పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్ మీట్ పద్మావతి మహిళా క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో గత రెండు రోజులు పాటు జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ అంతర్ కళాశాలల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ మంగళవారం ముగిసింది. ఇందులో 14 పాలిటెక్నిక్ కళాశాలల నుండి సుమారు 241 మం మహిళా క్రీడాకారిణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో పద్మావతి మహిళా పాలిటెక్నిక్ క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, ఏబిఆర్ఎస్ఎం నేషనల్ సెక్రటరీ లక్ష్మణ్ జి, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి, టిటిడి విద్యాశాఖ సెక్రటరీ డాక్టర్ జి వెంకటసుబ్బయ్య పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను విద్యార్థులకు అందించారు. అనంతరం విజేతలుగా నిలిచిన మహిళా క్రీడాకారులకు బహుమతులను ట్రోఫీలను అందజేశారు. వ్యక్తిగతంగా నిర్వహించిన పోటీలలో పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల కు చెందిన కె అశ్విని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్టేట్ బోర్డ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, టిటిడి కి పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్వీయూలో ప్రైవేటు వ్యక్తుల బ్యానర్లు నిషిద్ధం : రిజిస్ట్రార్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రాయలసీమలో ఎస్వీయుకు చరిత్ర కలిగి విద్యాని కేంద్రం గా దేశ భవిష్యత్తుకు విద్యార్థులను తయారు చేసే పవిత్ర ప్రదేశమైన యూనివర్సిటీలో ప్రైవేటు వ్యక్తుల బ్యానర్లు నిషేధించామని రిజిస్టర్ భూపతి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో విశ్వవిద్యాలయంలో లోపల బయట ప్రైవేటు సంస్థల రాజకీయ పక్షాలకు చెంన వ్యక్తుల పుట్టిన రోజు సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం భారీగా పెరిగాయున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిం. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ప్రైవేటు సంస్థల సమావేశాలు, బ్యానర్లు పెట్టడం నిషేధించామన్నారు. ఇకపై ఎస్వీయూ ప్రధాన ముఖద్వారం వద్దు ప్రైవేటు వ్యక్తుల హోర్డింగులు పెట్టరాదన్నారు. అలాగే విశ్వవిద్యాలయం ప్రాంగణం, సమీపంలో అంటే విశ్వవిద్యాలయం ప్రహరీ బైట కూడా (విశ్వవిద్యాలయం గోడలు,పరిసరాల్లో) అటువంటి బ్యానర్లు, హోర్డింగులు పెట్టడాన్ని విశ్వవిద్యాలయం పూర్తిగా నిషేధించామన్నారు. కేవలం విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన సదస్సులు, ప్రభుత్వ సంబంధ కార్యక్రమాలకు చెందిన బ్యానర్లకు మాత్రమే అనుమతుందని తెలిపారు. అలా కాకుండా ప్రైవేటు వ్యక్తులకు చెందిన హోర్డింగులు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే హాస్టళ్లలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిన కఠిన ఉంటాయని హెచ్చరించారు.

## యువ ఆపద మిత్ర కోసం రిజిస్ట్రార్ చేసుకోండి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, భారత్ స్కౌట్స్ గైడ్స్ సంస్థ18 సంవత్సరముల నుండి 40 లోపు వారికీ యువ ఆపద మిత్ర అను పథకమును ప్రవేశపెట్టియున్నారు. ఈ నెల 31 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి జి. విజయ్ కుమార్ కోరారు. యూనిట్ లీడర్లు, టీచర్లు కూడా ఈ శిక్షణలో పాల్గొనవచ్చని తెలిపారు. 7 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం వీరికి రూ.10 వేలు విలువ చేసే కిట్టు అందజేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే మూడు సంవత్సరాలకు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వం వారే చేస్తారు. మెడికల్ ఇన్సూరెన్స్ కూడా చేయబడుతుంది. ఈ శిక్షణ పొందిన వారు జిల్లాలో ఏవైనా విపత్తులు జరిగినప్పుడు , ప్రభుత్వ సహాయక చర్యలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు విజయకుమార్, సెల్ నంబర్ 944144992, 9963981617 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి.

**రొంపిచెర్ల- మేజర్ న్యూస్:** రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ ను మంగళవారం చిత్తూరు డిఎస్పి సాయినాథ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్లోని పలు రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలని, పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సర్కిల్ సిఐ, ఎస్సైలు సుబ్బారెడ్డి, మధుసూదన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీ కోసం.. మీ కుటుంబం కోసం హెల్మెట్ దరించండి. అంటూ పోలీసుల ర్యాలీ..

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న సరస్వతి స్కూల్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం చిన్న పిల్లలకు పోలీస్ కోడ్ దుస్తులు ధరించి హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి అంటూ స్థానిక పోలీస్ స్టేషన్ చేరుకుని సభ్ఇన్సపెక్టర్ బ్రహ్మ నాయుడు వద్దకు వచ్చి సెల్యూట్ చేశారు. అనంతరం కమిటి సభ్యులు మాట్లాడుతూ ప్రాణ భద్రత లక్ష్యం హెల్మెట్ బరువు కాకూడదని అన్నారు. పోలీసుల మన ప్రాణాలను కాపాడిందుకు నిరంతరం కృషి చేస్తూ ఉన్నారని అన్నారు. మీ ప్రయాణం సురక్షితంగా ఉండాలి. అంతే కాకుండ మిమ్ములను నమ్ముకుని ఉన్న కుటుంబం మీకు గుర్తుకు వస్తూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కోరారు.